


# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక :171 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు మంగళవారం 25 ఫిబ్రవరి 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 171 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE TUE 25 FEBRUARY 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

## తెలుగు రాష్ట్రాల్లో మోగిన మరో ఎన్నికల నగారా..

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ రిలీజ్




- ఏపీలో 5, తెలంగాణలో 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు... షెడ్యూల్ విడుదల
- ఏపీ తెలంగాణల్లో వచ్చే నెలలో ఖాళీ కానున్న 10 ఎమ్మెల్సీ స్థానాలు
- ఏపీలో 5, తెలంగాణలో 5 స్థానాలకు మార్చి 3న నోటిఫికేషన్ విడుదల
- మార్చి 20న ఎన్నికలు... అదే రోజున లెక్కింపు

పెన్ పవర్ డెస్క్:ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో త్వరలో మొత్తం 10 ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. దాంతో, ఏపీలో ఐదు, తెలంగా ణలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు నేడు షెడ్యూల్ విడుదలైంది. ఏపీలో ఐదుగురు ఎమ్మెల్సీల పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. యనమల రామకృష్ణుడు, జంగా కృష్ణమూర్తి, డి.రామారావు,

వివరాలు 2లో..

# అదే మా ప్రభుత్వ ఆకాంక్ష

### 2029 నాటికి ప్రతి పేద కుటుంబానికి ఇల్లు

### ఏపీ బడ్జెట్ సమావేశాలు... గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం హైలెట్స్

- ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్ర గవర్నర్
- పోలవరం, అమరావతిని పట్టాలెక్కించామని వెల్లడి
- విద్య, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టామని వెల్లడి
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ రూ. 16 లక్షల కోట్లకు విస్తరించిందని వ్యాఖ్య
- బీసీల ఉన్నతి కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టామన్న గవర్నర్



## 11 నిమిషాల్లోనే వెళ్లిపోయిన జగన్!

అనర్హత వేటు తప్పించుకునేందుకు అసెంబ్లీకి వచ్చారనే విమర్శల మధ్య.. బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన 11 నిమిషాలకే ఇక చాల్లే పోదం పదండి అన్నట్లు వైకాపా సభ్యులతో కలిసి జగన్ బయటకు వచ్చేశారు. గవర్నర్ ప్రసంగం సాగుతుండగా సభలో గందరగోళం స ృష్టించేందుకు వైసీపీ సభ్యులు యత్నించారు. ప్రతిపక్షంగా గుర్తించాలని ఆ పార్టీ సభ్యులు నినాదాలు చేశారు.

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ నజీర్ ప్రసంగిస్తున్నారు. "ఎన్నికల్లో ప్రజలు మా ప్రభుత్వానికి తిరుగులేని మెజారిటీ ఇచ్చారు. ప్రజల కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైంది. గత ప్రభుత్వ పాలనతో రాష్ట్రం ఎంతో నష్టపోయింది. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నాం. అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. మెగా డీఎస్సీ దస్త్రంపై సంతకం చేశాం. అన్న క్యాంటీన్‌లు తెచ్చి పేదవాళ్ల ఆకలి తీరుస్తున్నాం.కూటమి వచ్చాక రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం. మా ప్రభుత్వం వచ్చాక తలసరి ఆదాయం పెరిగింది. అవకాశాలిస్తే ప్రతి ఒక్కరూ మెరుగైన సేవలు అందిస్తారని నమ్ముతున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటికి వెళ్లి పింఛన్లు అందిస్తున్నాం. పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నాం. విద్య, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక ద ృష్టి సారించాం. 2047 నాటికి స్వర్ణాంధ్ర కలను సాకారం చేస్తాం. బీసీ వర్గాలు సమాజానికి వెన్నెముక. వారికోసం ప్రత్యేక కార్యక్రమాలు. స్థానిక సంస్థలు, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టాం. అర్హులైన అందరికీ సొంతిల్లు ఉండాలనేదే మా ఆకాంక్ష" అని తెలిపారు.

**కందుకూరి వ్యాఖ్యలను ప్రస్తావించిన గవర్నర్**

బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ ప్రసంగిస్తూ కందుకూరి వ్యాఖ్యలను ప్రస్తావించారు. "ప్రతి వ్యక్తిలో ప్రతిభ ఉంటుంది. అవకాశమిస్తే బయటకు వస్తుంది. సమాజ అభివ ృద్ధికి సంక్షేమం, అభివ ృద్ధి కలిసి కట్టుగా వెళ్లాలి. మా ప్రభుత్వం గత ఎనిమిది నెలల్లోనే గణనీయమైన పురోగతి సాధించింది. 22 కొత్త విధానాల ద్వారా సుస్థిర వృద్ధికి బాటలు వేశాం.

వివరాలు 2లో..

## పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ



- 19వ విడత నిధులను విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ
- 9.7 కోట్ల మంది రైతులకు రూ.22 వేల కోట్లను విడుదల చేసిన కేంద్రం
- ఒక్కో రైతుకు పెట్టుబడి సాయం కింద ఏడాదికి రూ.6 వేలు

వివరాలు 2లో..

## నా సేవలు కాంగ్రెస్ వద్దనుకుంటే నాకు చాలా వ్యాపకాలు ఉన్నాయి



- కేరళలో వామపక్ష ప్రభుత్వంపై శశిథరూర్ ప్రశంసలు
- పార్టీ వద్దనుకుంటే తనకు సొంత పనులు ఉన్నాయన్న శశిథరూర్
- తన ప్రసంగం కోసం ప్రపంచ దేశాల నుండి ఆహ్వానాలు అందుతున్నాయన్న శశిథరూర్

వివరాలు 2లో..

## తొలి ప్రాధాన్యత ఓట్లతోనే కూటమి అభ్యర్థులు గెలవాలి

- ఈ నెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్
- ఉండవల్లి నివాసంలో నారా లోకేశ్ సమీక్ష
- ప్రచారానికి అతి తక్కువ సమయం ఉందని వెల్లడి
- టెక్నాలజీ వాడుకుని ఓటరుకు చేరువ కావాలని సూచన



పెన్ పవర్ డెస్క్:ఉభయ గోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తొలి ప్రాధాన్యత ఓట్లతోనే కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీతో ఘన విజయం సాధించాలని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీ సీనియర్ నేతలతో మంత్రి లోకేశ్ నేడు ఉండవల్లి నివాసంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన

వివరాలు 2లో..

## వల్లభనేని వంశీపై ఆరోపణలు... సిట్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం

- వంశీ అక్రమాలకు పాల్పడ్డారంటున్న ప్రభుత్వం
- వంశీ వల్ల ప్రభుత్వానికి రూ.195 కోట్ల నష్టం వాటిల్లిందంటున్న సర్కారు
- నలుగురితో సిట్ ఏర్పాటు చేస్తూ నేడు ఉత్తర్వులు
- జీవీజీ అశోక్ కుమార్ నేతృత్వంలో సిట్ నియామకం

పెన్ పవర్ డెస్క్:గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి మరిన్ని ఇబ్బందులు తప్పేలా లేవు. ఆయనపై వచ్చిన ఆరోపణలను విచారించేందుకు కూటమి ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. జీవీజీ అశోక్ కుమార్ నేతృత్వంలోని ఈ సిట్ లో నలుగురు సభ్యులు

వివరాలు 2లో..



## ఏపీ అసెంబ్లీకి వర్కింగ్ డే కాదా...?

- అసెంబ్లీకి వరుసగా 60 పనిదినాల పాటు రాకపోతే అనర్హత వేటు
- అసెంబ్లీకి జగన్ రాక ప్రాధాన్యత సంతరించుకున్న వైనం
- గవర్నర్ ప్రసంగం లాంఛనప్రాయమేనన్న అధికారులు
- సాంకేతికంగా నేడు నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అని వివరణ
- సంతకాలు పరిగణనలోకి తీసుకోబోమని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:అసెంబ్లీకి వరుసగా 60 పనిదినాల పాటు హాజరుకాకపోతే ఎమ్మెల్యే లపై అనర్హత వేటు పడుతుందున్న నేపథ్యంలో... నేడు వైసీపీ అధినేత జగన్, ఆయన పార్టీ ఎమ్మెల్యేలు సభకు హాజరుకావడం ప్రాధాన్యత

వివరాలు 2లో..

## మీరు 11 మంది వచ్చింది 11 నిమిషాల కోసమా?



పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల మరోసారి తీవ్ర విమర్శలతో విరుచుకుపడ్డారు. ఏపీ అసెంబ్లీలో జగన్, వైసీపీ సభ్యుల తీరును తప్పుబడుతూ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆమె నిలదీశారు. జనాలు ఛీ కొడుతున్నా జగన్ తీరు మాత్రం మారడం లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మీరు 11 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చింది 11 నిమిషాలు ఉండటానికా? అని ప్రశ్నించారు.

వివరాలు 2లో..

- జనాలు ఛీ కొడుతున్నా జగన్ తీరు మారడం లేదంటూ ఘాటు వ్యాఖ్యలు
- ప్రజా సమస్యల కన్నా మీకు ప్రతిపక్ష హెూదానే ముఖ్యమా? అని నిలదీసిన షర్మిల
- సభ్యత్వాలు రద్దవుతాయనే భయంతో హాజరు కోసం వచ్చారా? అని మండిపాటు

## అది సూపర్ ఫుడ్.. ఏడాదిలో 300 రోజులు తీసుకుంటా



పెన్ పవర్ డెస్క్: మఖానా సూపర్ ఫుడ్ అని, అది ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకారి అని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. 365 రోజుల్లో 300 రోజులు అది తన ఆహారంలో భాగమయ్యేలా చూసుకుంటా నని వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఉన్న చాలామంది ప్రజలకు అల్పాహారంలో మఖానా ఉంటుందని, అంతర్జాతీయ స్థాయిలో దాని ఉత్పత్తి ఉండాలని పేర్కొన్నారు.

వివరాలు 2లో..

## జగన్ తో భేటీ అయిన మాజీ మంత్రి రోజా



- తాడేపల్లిలోని జగన్ నివాసంలో ఆయనను కలిసిన రోజా
- గాలి జగదీశ్ ను పార్టీలో చేర్చుకోవాలనుకుంటున్న హైకమాండ్!
- ఇదే అంశంపై జగన్, రోజా మధ్య చర్చ జరిగినట్టు సమాచారం

వివరాలు 2లో..

## ఫిక్స్ అయిపోండి... ఈ ఐదేళ్లలో మీకు ప్రతిపక్ష హెూదా రాదు

- జనసేనకు వచ్చినన్ని సీట్లు కూడా వైసీపీకి రాలేదని పవన్ ఎద్దేవా
- ప్రతిపక్ష హెూదాను ప్రజలు ఇస్తారని వ్యాఖ్య
- రాష్ట్రంలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన అన్న పవన్

పెన్ పవర్ డెస్క్: వైసీపీని ప్రతిపక్షంగా గుర్తించాలంటూ ఏపీ బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం సమయంలో వైసీపీ సభ్యులు నినాదాలు చేసిన సంగతి తెలిసిందే. దాదాపు 11 నిమిషాల పాటు గవర్నర్

వివరాలు 2లో..



## మాతో 32 మంది ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు...

### సీఎం బీజేపీతో టచ్‌లో ఉన్నారు

- మంత్రులు కూడా టచ్‌లో ఉన్నారన్న పంజాబ్ కాంగ్రెస్ నేత ప్రతాప్ సింగ్ బజ్వా
- కేజ్రీవాల్ తొలగిస్తే భగవంత్ మాన్ బీజేపీలోకి వెళతారని జోస్యం
- ఆమ్ ఆద్మీ పార్టీ పంజాబ్ చీఫ్‌కు ఈ విషయం తెలుసని వ్యాఖ్య




వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# 300 రోజులుగా ఐఎస్ఎస్ లోనే

ఎనిమిది రోజుల కోసం వెళ్లి, దాదాపు 300 రోజులు అంతరిక్షంలోనే చిక్కుకుపోయారు సునీత విలియమ్స్. అయితే ఆమెను ఇంతకాలం అంతరిక్షంలోనే ఉంచడానికి కారణం.. మాజీ అధ్యక్షుడు జో బైడెన్ రాజకీయాలే అంటూ ఇటీవల ట్రంప్ సంచలన కామెంట్ చేసారు. ఇక, తగుతునమ్మా అని.. ఆ కామెంట్లను ఎలన్ మస్క్ సమర్థించారు. అయితే, మస్క్ తీరుపై మాజీ ఆస్ట్రోనాట్ మోగెన్సెన్ తీవ్రంగా మండిపడ్డారు. అబద్ధాలు చెప్పొదంటూ హెచ్చరించారు.ప్లాన్ చేసింది ఎనిమిది రోజులే కానీ? ఇప్పుడు, దాదాపు 300 రోజులు అంతరిక్షంలో చిక్కుకుపోవాల్సి వచ్చింది సునీతా విలియమ్స్. సాంకేతిక సమస్యల మధ్య భూమికి తిరిగి రావాల్సిన స్టార్‌లైనర్ మొరాయిస్తుందంటూ? పరిష్కారం కోసం నాసా నెలల తరబడి ప్రయత్నాలు చేసింది. చివరికి, మొండిగా నమ్మిన బోయింగ్‌ను కాదని.. మస్క్ కంపెనీ స్పేస్ ఎక్స్ నుండి రెస్క్యూ ఫ్లైట్‌ని పంపిస్తామని నాడు బైడెన్ ప్రభుత్వం చెబుతూ వచ్చింది. అప్పుడనీ.. ఇప్పుడనీ.. గతేడాది జూన్ నుండీ ఇప్పటి వరకూ సాగదీసి, లాగదీసి.. రాబోయే మార్చి నెలలో భూమికి తిరిగి వస్తారని ఇటీవలే ప్రకటించారుస్పేస్ ఎక్స్ అభివృద్ధి చేసిన డ్రాగన్ స్పేస్ క్రాఫ్ట్ మార్చి 12వ తేదీన ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కు వెళ్తుంది. మార్చి 19వ తేదీన వ్యోమగాములతో తిరిగి భూమిని చేరుతుందని ప్రకటించారు. ఇక, 8 నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఎన్నో అనుమానాలను పటాపంచలు చేస్తూ మార్చి 19న సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లు భూమ్మీద కాలుమోపనున్నారు.అయితే, గత నవంబర్‌లో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న వ్యోమగాములకు సంబంధించి ఓ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అందులో సునీతా విలియమ్స్ ఎప్పుడూ లేనంత సన్నగా కనిపించారు. వెయిట్ లాస్ అడ్వర్టైజ్‌మెంట్‌లో చూపించినట్లు 'అప్పుడు అలా, ఇప్పుడు ఇలా' అన్నవిధంగా సునీతా విలియమ్స్ ఫోటోలు నెట్టింట చక్కర్లు కొట్టాయి. ఈ ఫోటోలో సునీతా విలియమ్స్ బరువు తగ్గినట్లుగా, నీరసంగా ఉన్నట్లు, బుగ్గలు లోపలికి వెళ్లినట్లుగా కనిపించారు.ఈ ఫోటో ఇంటర్నెట్‌లో అందర్నీ ఆందోళనకు గురి చేసింది. ఆమె పోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్నారని, అందువల్లనే ఆమె బలహీనంగా కనిపిస్తున్నారని అమెరికాకు చెందిన సియాటిల్ నివాసి, శ్వాసకోశ సంబంధిత వ్యాధుల నిపుణులు డాక్టర్ వినయ్ గుప్తా కామెంట్ చేశారు. దీంతో సునీతా విలియమ్స్ ఆరోగ్య పరిస్థితిపై పెద్ద ఎత్తున చర్చ రాజుకుంది. అంతరిక్ష కేంద్రంలో ఎక్కువ రోజులపాటు ఉండటం వల్ల సునీత విలియమ్స్ ఆరోగ్యం క్షీణిస్తుందని, దీనికి అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా వైఫల్యమే కారణమంటూ ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వినిపించాయి.అయితే, పలు సందర్భాల్లో ఐఎస్ఎస్‌లో తాము సేఫ్‌గా ఉన్నట్లు ఇద్దరు వ్యోమోగాములు వెల్లడించారు. ఈ సుదీర్ఘ సమయంలో? సునీతా విలియమ్స్ అత్యధిక సమయం స్పేస్‌వాక్ చేసిన మహిళా వ్యోమగామిగా రికార్డు కూడా నెలకొల్పారు. ఆమె 62 గంటల 6 నిమిషాల పాటు అంతరిక్షంలో నడిచారు. వ్యోమనౌకలో సాంకేతిక సమస్య వచ్చినప్పుడు దాంట్లో నుంచి బయటకొచ్చి కొన్ని రిపేర్లు కూడా చేశారు. 6.5 గంటల పాటు ఈ ప్రక్రియ కొనసాగింది.సునీత తొమ్మిదో స్పేస్ వాక్ కాగా.. విల్‌మోర్‌కు ఐదోది. మొత్తం 62.6 గంటల పాటు ఈ విన్యాసంలో సునీత పాల్గొన్నారు. దీంతో గతంలో నాసా వ్యోమగామి పెగ్గీ విట్సన్ పేరిట 60.21 గంటల పాటున్న స్పేస్‌వాక్ రికార్డును సునీత అధిగమించారు. రిపేరింగ్ టైమ్‌లో ఐఎస్ఎస్ నుంచి బయకొచ్చి, రేడియో ఫ్రీక్వెన్సీ గ్రూప్ యాంటినా వ్యవస్థ సహా ప్రైమరీ ఆబ్జెక్టివ్‌లను పూర్తిచేశారు. అక్కడి ఉపరితలంపై నమూనాలను ల్యాబ్ విశ్లేషణ కోసం సేకరించారు.ఏది ఏమైనప్పటికీ.. ఆరు నెలల కంటే వ్యోమగాములు అంతరిక్షంలో ఎక్కువకాలం ఉంటే వారి ఎముకల సాంద్రత తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. అందుకే, ఇన్ని రోజుల తర్వాత తిరిగి భూమి పైకి వస్తున్నప్పటికీ.. వచ్చాక తలెత్తే సమస్యలపై ఇటీవల తీవ్ర చర్చ జరిగింది. దాన్ని ఊహించుకుంటేనే భయమేస్తోందని కూడా వ్యోమోగాములు అన్నారు. గ్రావిటీలో చాలా ఇబ్బంది ఉంటుందనీ? వీళ్లు 8 నెలలుగా గాలిలో తేలిన వీళ్లు.. భూమిపైకి రాగానే కూర్చోలేరు.. పడుకోలేరు.. నిలబడలేరు.. నడవలేరని అంటున్నారు. ఒక పిన్నీసుని కూడా ఎత్తడానికి చాలా ఒత్తిడి ఉంటుందనీ.. అదేదో డంబెల్ మోసినట్లు ఉంటుందని చెబుతున్నారు.ఇప్పటి వరకూ తేలుతూనే గడిపారు కాబట్టీ గురుత్వాకర్షణ కలిగిన వాతావరణంలోకి వస్తే ఎన్నో సమస్యలు ఎదురవుతాయనీ.. భూమిపై పరిస్థితులకు సర్దుకుపోవడానికి చాలా టైమ్ పట్టే అవకాశం ఉందని అంటున్నారు. ముఖ్యంగా శరీరమంతా ఏదో భారంగా అనిపిస్తుంది. రక్తనాళాలు, గుండె పనితీరులో కూడా ఇబ్బంది ఉంటుందనీ.. ఒక్కోసారి, గుండె ఆగిపోయే పరిస్థితి వస్తుందని వైద్యులు అంటున్నారు. ఈ పరిస్థితుల్లో వాళ్లు కొత్తగా నడకను నేర్చుకోవాల్సి ఉంటుందనీ.. చాలా పనుల్లో చిన్నపిల్లల్లా నేర్చుకోవాలని చెబుతున్నారు. ఇక, వీళ్లద్దరూ భూమికి చేరుకున్న తర్వాత? పరిణామాలు ఎలా ఉంటాయన్నది చూడాలి.

# అదే మా ప్రభుత్వ ఆకాంక్ష

- మొదటి పేజీ తరువాయి
పోలవరం, అమరావతి మళ్లీ పట్టాలెక్కించాం. విశాఖ ఉక్కు పరిరక్షణ, రైల్వే జోన్ ఏర్పాటు హామీలు నెరవేర్చాం. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, టాటా పవర్, గ్రీన్ కో గ్రూప్, బీపీసీఎల్, టీసీఎస్ కంపెనీలకు ఆకర్షించాం. ఇన్వెస్టర్లు ఇప్పటి వరకు రూ. 6.5 లక్షల కోట్ల పెట్టబడులు పెట్టారు. ఆయా పెట్టుబడుల ద్వారా 4 లక్షల మందికి ఉపాధి అవకాశాలు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ రూ. 16 లక్షల కోట్లకు విస్తరించింది. తలసరి ఆదాయం కూడా రూ. 2.68 లక్షలకు పెరిగింది. రాష్ట్రంలో ఐటీ విప్లవానికి సీఎం శ్రీకారం చుట్టాం. అమెరికాలోని ప్రవాస తెలుగువాళ్ల తలసరి ఆదాయం ఎక్కువ. ప్రస్తుతం ఏపీ మరో విప్లవానికి నాయకత్వం వహిస్తోంది. పరిపాలన, పరిశ్రమలు, ఆర్థిక వృద్ధిలో ఏఐను వినియోగిస్తున్నాం. పీపుల్ ఫస్ట్ విధానంతో స్వరా ంధ్ర సాధనకు సమగ్ర రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేశాం. దేశంలోనే తొలిసారిగా మెగా పేరెంట్ – టీచర్ మీటింగ్ నిర్వహించాం. తల్లులకు చేయూతనిస్తూ 'తల్లికి వందనం' అమలు చేయబోతున్నాం" అని గవర్నర్ వెల్లడించారు.

## తెలుగు రాష్ట్రాల్లో మోగిన మరో ఎన్నికల నగారా..

- మొదటి పేజీ తరువాయి
పి. అశోక్ బాబు, తిరుమలనాయుడు పదవీకాలం వచ్చే నెలతో ముగియనుంది. తెలంగాణలో సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, మీర్జా రియాజుల్ హసన్, శేరి సుభాష్ రెడ్డి, ఎగ్గె మల్లేశంల పదవీకాలం కూడా వచ్చే నెలతో ముగియనుంది. ఈ నేపథ్యంలో, ఆయా ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు మార్చి 3న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. మార్చి 10 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. మార్చి 11న నామినేషన్ల పరిశీలన చేపడతారు. నామినేషన్ల ఉపసంహరణకు మార్చి 13 వరకు గడువు ఇచ్చారు. మార్చి 20న ఎన్నికలు నిర్వహించనున్నారు.

ఓట్ల లెక్కింపు కూడా మార్చి 20న పోలింగ్ ముగిశాక సాయంత్రం 5 గంటల నుంచి చేపడతారు. కాగా, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు.

## తొలి ప్రాధాన్యత ఓట్లతోనే కూటమి అభ్యర్థులు గెలవాలి

- మొదటి పేజీ తరువాయి
మాట్లాడుతూ ప్రచారానికి అతి తక్కువ సమయం మాత్రమే ఉండటంతో టెక్నాలజీ వినియోగం ద్వారా ప్రతి ఓటరును అభ్యర్థించాలని అన్నారు. ఎన్నికల ముందు రోజు శివరాత్రి పండుగ నేపథ్యంలో ప్రతి ఓటరు పోలింగ్ బూత్ లకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకునేలా ఇన్ చార్జి మంత్రులు, శాసనసభ్యులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఎన్నికల రోజు పరిస్థితిని ఎప్పటికప్పుడు కేంద్ర కార్యాలయం నుంచి పర్యవేక్షించేందుకు వార్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కూటమి నాయకులంతా కలసికట్టుగా పార్టీ అభ్యర్థుల ఘన విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవి, జోనల్ కోఆర్డినేటర్లు సుజయకృష్ణ రంగారావు, ఎం.వి సత్యనారాయణ రాజు, దామచర్ల సత్య, మందలపు రవి తదితరులు పాల్గొన్నారు.

## వల్లభనేని వంశీపై ఆరోపణలు... సిట్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం

- మొదటి పేజీ తరువాయి
ఉంటారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వంశీ అక్రమాల వల్ల రూ.195 కోట్ల నష్టం వచ్చిందని ప్రభుత్వం చెబుతోంది. వంశీపై అక్రమ మైనింగ్, భూకబ్జా ఆరోపణలు ఉన్నాయి. గన్నవరం టీడీపీ ఆఫీసు కంప్యూటర్ ఆపరేటర్ సత్యవర్ధన్ కిడ్నాప్ వ్యవహారంలో వల్లభనేని వంశీని పోలీసులు అరెస్ట్ చేయడం తెలిసిందే. ఆయన ప్రస్తుతం విజయవాడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. తాజాగా ఆయనను మూడు రోజుల పోలీస్ కస్టడీకి అప్పగిస్తూ విజయవాడ ఎస్సీ, ఎస్టీ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది.

## ఏపీ అసెంబ్లీకి వర్కింగ్ డే కాదా...?

- మొదటి పేజీ తరువాయి
సంతరించుకుంది. సభకు హాజరైన కాసేపటికే, తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వడంలేదంటూ వైసీపీ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. అయితే, ఇవాళ అసెంబ్లీకి వర్కింగ్ డే కాదని అధికారులు చెబుతున్నారు. అసెంబ్లీ సమావేశాల మొదటి రోజున గవర్నర్ ప్రసంగించడం లాంఛనంగా జరిగే కార్యక్రమని, ఇది వర్కింగ్ డేగా పరిగణించబోరని అధికారులు వివరించారు. అసెంబ్లీ స్పీకర్ అధ్యక్షతన జరిగే సమావేశాన్నే వర్కింగ్ డేగా లెక్కిస్తారని స్పష్టం చేశారు. ఇవాళ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరై సంతకాలు చేసినప్పటికీ, ఆ సంతకాలను తాము పరిగణనలోకి తీసుకోబోమని అధికారులు వివరించారు. సాంకేతికంగా చూస్తే అసెంబ్లీ సమావేశాలు రేపు ప్రారంభం అవుతున్నట్టు లెక్క అని తెలిపారు.

## ఫిక్స్ అయిపోండి... ఈ ఐదేళ్లలో మీకు ప్రతిపక్ష హోదా రాదు

- మొదటి పేజీ తరువాయి
ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసిన వైసీపీ సభ్యులు... ఆ తర్వాత సభ నుంచి వాకౌట్ చేశారు. వైసీపీ డిమాండ్ పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.ప్రతిపక్ష హోదా అనేది ముఖ్యమంత్రి, స్పీకర్ ఇస్తే తీసుకునేది కాదని... ఆ హోదాను ప్రజలు ఇస్తారని పవన్ చెప్పారు. వైసీపీకి ప్రజలు కేవలం 11 సీట్లను మాత్రమే ఇచ్చారని... రాష్ట్రంలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన అని... జనసేనకు వచ్చినన్ని సీట్లు కూడా వైసీపీకి రాలేదని ఎద్దేవా చేశారు. వైసీపీకి ప్రతిపక్ష హోదా రాదని చెప్పారు. జనసేన కంటే ఒక్క సీటు ఎక్కువ వచ్చి ఉన్నా ప్రతిపక్ష హోదా ఇచ్చేవాళ్లమని తెలిపారు.

ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే సభను అడ్డుకుంటామంటే కుదరదని పవన్ అన్నారు. సభకు వచ్చిన వెంటనే ఆందోళన చేయడం వైసీపీ దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు. ఈ ఐదేళ్లలో మీకు ప్రతిపక్ష హోదా రాదు... ఫిక్స్ అయిపోండని అన్నారు. ప్రత్యేక హోదా ఇవ్వడానికి నిబంధనలు ఉన్నాయని అన్నారు.

జ్వరంతో బాధపడుతున్నప్పటికీ అసెంబ్లీకి వచ్చిన గవర్నర్ రెండు గంటల

సేపు ప్రసంగించారని... ఆయన ప్రసంగాన్ని అడ్డుకోవడానికి వైసీపీ యత్నించడం దారుణమని అన్నారు. వైసీపీ నేతలు హుందాగా వ్యవహరించడం నేర్చుకోవాలని చెప్పారు. ప్రజలు ఇచ్చిన 11 సీట్లను గౌరవించి సభకు రావాలని... మీకు వచ్చిన సీట్లకు అనుగుణంగా సభలో మాట్లాడేందుకు స్పీకర్ సమయాన్ని కేటాయిస్తారని అన్నారు.

## మాతో 32 మంది ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు...

**పెన్ పవర్ డెస్క్:**తనతో 32 మంది ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని పంజాబ్ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ప్రతాప్ సింగ్ బజ్వా అన్నారు. వారిలో కొందరు మంత్రులు కూడా ఉన్నారని వెల్లడించారు. పంజాబ్ లో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ, ప్రతిపక్ష కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. తాజాగా, ప్రతాప్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన 32 మంది తనతో సంప్రదింపులు జరుపుతున్నారని, మరికొంతమంది బీజేపీతోనూ టచ్‌లో ఉండే అవకాశముందని వ్యాఖ్యానించారు.ఆమ్ ఆద్మీ పార్టీ ప్రజాప్రతినిధులు తమతో టచ్‌లో ఉన్న విషయం ఆ పార్టీ పంజాబ్ చీఫ్ అమన్ బరోడాకు కూడా తెలుసని వ్యాఖ్యానించారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలందరికీ ఇదే చివరి అవకాశమని అర్థమైందని ఆయన అన్నారు. అందుకే వారు టిక్కెట్ల కోసం కొత్త పార్టీల వైపు చూస్తున్నారని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా బీజేపీతో టచ్‌లో ఉన్నారని వ్యాఖ్యానించారు. కేజ్రీవాల్ ఆయనను ముఖ్యమంత్రి పదవి నుండి తొలగిస్తే బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎప్పుడూ తప్పుడు ప్రకటనలు చేయలేదని కూడా ప్రతాప్ సింగ్ బజ్వా అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని పడగొట్టే ఉద్దేశం తమకు లేదని ఇదివరకు కూడా చెప్పామని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచే ఆలోచన కూడా లేదని ఆయన అన్నారు. ఆ పని బీజేపీయే చేస్తుందని ఆరోపించారు.

## మీరు 11 మంది వచ్చింది 11 నిమిషాల కోసమా?

- మొదటి పేజీ తరువాయి
ప్రజా సమస్యల కన్నా మీకు ప్రతిపక్ష హోదానే ముఖ్యమా అని నిలదీశారు. సభ్యత్వాలు రద్దవుతాయనే భయంతో హాజరు కోసం వచ్చారా? కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడానికి మీకు ప్రతిపక్ష హోదానే కావాలా ? అంటూ వరుస ప్రశ్నలు సంధించారు.అలాగే గవర్నర్ ప్రసంగంపై కూడా షర్మిల విమర్శలు గుప్పించారు. ఆయన ప్రసంగంలో పసలేదని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలు కోసం ఎదురుచూస్తున్న రాష్ట్ర ప్రజలకు గవర్నర్ ప్రసంగం తీవ్ర నిరాశను మిగిల్చిందని ఆమె దుయ్యబట్టారు.

## నా సేవలు కాంగ్రెస్ వద్దనుకుంటే నాకు చాలా వ్యాపకాలు ఉన్నాయి

**పెన్ పవర్ డెస్క్:**పార్టీకి తన సేవలు అవసరం లేదని భావించేట్టయితే, తనకు ఇతర వ్యాపకాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శశిథరూర్ అన్నారు. కేరళలో ప్రతిపక్ష వామపక్ష ప్రభుత్వంపై ఆయన ప్రశంసలు కురిపించారు. అదే సమయంలో పార్టీ తనను వద్దనుకుంటే తనకు ఇబ్బందేమీ లేదని కూడా అధిష్ఠానానికి సందేశం పంపించారు.శశిథరూర్ అంతకుముందు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై ప్రశంసలు కురిపించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశం కావడంపై ప్రశంసలు కురిపించారు. ఇటీవల, ఆయన కేరళ కాంగ్రెస్ పార్టీపై కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేరళలో కాంగ్రెస్ పార్టీకి నాయకుడు లేదని ఓ ఇంటర్వ్యూలో విమర్శించారు. ఈ ఇంటర్వ్యూ బుధవారం ప్రసారం కానుంది. ఇందుకు సంబంధించిన టీజర్ బయటకు వచ్చింది.శశిథరూర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అసహనంతో ఉంది. శశిథరూర్ మాత్రం తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. కేరళ అభివృద్ధి గురించి అభిప్రాయాలు తెలియజేసే హక్కు తనకు ఉందని ఆయన అన్నారు. "పార్టీ నేను కావాలని కోరుకుంటే పార్టీ కోసం పని చేస్తాను, నేను వద్దు అని పార్టీ అనుకుంటే... చేసుకోవడానికి నాకు సొంత పనులు చాలా ఉన్నాయి" అని పేర్కొన్నారు.కాలం గడవడానికి తనకు ఎలాంటి వ్యాపకాలు లేవని అనుకోవద్దని వ్యాఖ్యానించారు. పుస్తకాలు, ప్రసంగాలు... ఇలా ఎన్నో ఉన్నాయని తెలిపారు. తన ప్రసంగం కోసం ప్రపంచ దేశాల నుంచి ఆహ్వానాలు అందుతున్నాయని అన్నారు.

## పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ

**పెన్ పవర్ డెస్క్:**రైతులకు పెట్టుబడి సాయం కింద కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం–కిసాన్ నిధులు సోమవారం జమ అయ్యాయి. పీఎం కిసాన్ యోజన కింద 19వ విడత నిధులను ఈరోజు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విడుదల చేశారు.బీహార్‌లోని భాగల్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో భాగంగా రూ.22 వేల కోట్లకు పైగా నిధులను విడుదల చేశారు. ఈ నిధులతో 9.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. పీఎం కిసాన్ పథకం కింద ఒక్కో విడత రూ.2 వేల చొప్పున ఏడాదికి మూడు విడతలు మొత్తం రూ.6 వేలు రైతుల ఖాతాల్లో జమ అవుతాయి.

## అది సూపర్ ఫుడ్.. ఏడాదిలో 300 రోజులు తీసుకుంటా

- మొదటి పేజీ తరువాయి
సోమవారం బిహార్‌లోని భాగల్‌పుర్‌లో పర్యటించిన సందర్భంగా.. తన ఆహారపు అలవాటు గురించి చెప్పారు.రైతుల శ్రేయస్సు కోసం బిహార్‌లో మఖానా బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు వార్షిక బడ్జెట్‌లో నిర్మలాసీతారామన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. 'మఖానా బోర్డు ఏర్పాటుకు రూ.100 కోట్లు కేటాయిస్తున్నాం. ఈ బోర్డు ద్వారా ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్ అవకాశాలు మెరుగుపడతాయి. రైతులకు శిక్షణ అందుతుంది. వారు అన్ని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలనూ పొందేలా బోర్డు చూస్తుంది' అని మంత్రి వివరించారు. దీనికి గుర్తుగా భాగల్‌పుర్ కార్యక్రమంలో మోదీకి మఖానాతో చేసిన దండను వేసి గౌరవించారు.

**లాలూ వ్యాఖ్యలు.. మండిపడిన ప్రధాని**

దిల్లీ రైల్వే స్టేషన్ తొక్కిసలాట ఘటనపై బిహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ చేసి వ్యాఖ్యలను ఉద్దేశించి మోదీ ఆగ్రహం వ్యక్తంచేశారు. "ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా నిర్వహణలో ఐక్యత కనిపిస్తోంది. భారతదేశ అద్భుతమైన వారసత్వాన్ని కాపాడేందుకు, భవిష్యత్తు నిర్మాణం కోసం ఎన్డీయే ప్రభుత్వం అందరితో కలిసి పనిచేస్తోంది. ఆటవిక రాజ్యాన్ని ప్రోత్సహించే ఈ వ్యక్తులు మన వారసత్వాన్ని, విశ్వాసాలను ద్వేషిస్తున్నారు" అని బిహార్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ దుయ్యబట్టారు.కుంభమేళా కు ప్రయాణికులు పోటెత్తడంతో ఇటీవల న్యూదిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట ( చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. 14వ నంబరు ప్లాట్‌ఫాంపై ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ నిలిచి ఉండడంతో భక్తులు అక్కడకు చేరుకున్నారు. ఇతర రైళ్లు ఆలస్యం కావడంతో వాటి కోసం వచ్చిన ప్రయాణికులు అదే సమయంలో 12, 13, 14 నంబరు ప్లాట్‌ఫాంలపై ఉన్నారు. దీంతో ఒక్కసారిగా అక్కడ రద్దీ పెరిగిపోయి తొక్కిసలాటకు దారితీసింది. ఈ ఘటనలో 18 మంది మరణించగా.. అనేక మంది గాయపడ్డారు.దీనిపై లాలూ ప్రసాద్ యాదవ్ స్పందిస్తూ.. కుంభమేళా అర్థంలేనిదని వ్యాఖ్యలు చేశారు. ఇదంతా బుజ్జగింపు రాజకీయమని ఆ విమర్శలను భాజపా తిప్పికొట్టింది. తాజాగా పీఎం స్పందించారు. ఇక ఈ ఏడాది చివర్లో బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ తరుణంలో అక్కడి రాజకీయాలు వేడెక్కాయి.


## జగన్ తో భేటీ అయిన మాజీ మంత్రి రోజా

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ అధినేత జగన్ ను ఆ పార్టీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా కలిశారు. తాడేపల్లిలోని జగన్ నివాసంలో ఆయనతో భేటీ అయ్యారు. ఇటీవలి కాలంలో నగరి నియోజకవర్గంలో చోటుచేసుకున్న పరిణామాలపై వీరు చర్చించినట్టు సమాచారం. దివంగత గాలి ముద్దుకృష్ణమ నాయుడి రెండో కుమారుడు, నగరి నేత గాలి జగదీశ్ ను పార్టీలో చేర్చుకునేందుకు వైసీపీ అధిష్ఠానం సిద్ధమయిందనే వార్తలు కొన్ని రోజులుగా వస్తున్న సంగతి తెలిసిందే. తొలుత వచ్చిన వార్తల ప్రకారం ఇప్పటికే వైసీపీలో జగదీశ్ చేరాల్సి ఉంది. అయితే, రోజా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఆయన చేరికకు బ్రేక్ పడిందని చెపుతున్నారు. ఈ నేపథ్యంలో, ఈ అంశంపై రోజాతో జగన్ చర్చించినట్టు సమాచారం. ఈ భేటీతో వైసీపీలో జగదీశ్ చేరికపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం నగరి నియోజకర్గంలో వైసీపీలో చోటుచేసుకున్న పరిణామాలు ఆసక్తికరంగా మారాయి.



# ఉపాధిలో బాల కార్మికులు

## పెద్దలతో పాటే చిన్నారులు పనుల్లోనే..
## కనీస వసతులు, రక్షణ చర్యలు కరువు
## తూతూ మంత్రంగా తనిఖీలు



View daily attendance taken at the work site (Through NMMS App)

State : ANDHRA PRADESH District : PRAKASAM Block : Pullalacheruvu Panchayat : MUTUKULA

Work Code : 0208002013/DP/GIS/991784 Work Name : Renovtion of Community Ponds for Comm mutukula gp mutukula kambi reddy cheruvu Msr No. : 25371

Group Photo 1

Uploaded Group Photo-1

Timestamp for Photo-1

Taken : 10 Feb 2025 08:40:29:000

Uploaded : 10 Feb 2025 12:47:02:983

Geo Co-ordinates: 16.1653084,79.5238598

Taken by: Gadde Soma Sankar

Designation: Gram Panchayat Level

Second Photo is not uploaded

| S.No | Job Card No | Worker Name | Attendance Date | Present/Absent |
|---|---|---|---|---|
| 1 | AP-08-002-013-014/010014 | Benjimen | 10 Feb 2025 00:00:00.000 | Present |
| 2 | AP-08-002-013-014/010036 | Kasaiah | 10 Feb 2025 00:00:00.000 | Present |
| 3 | AP-08-002-013-014/010035 | Pitchaiah | 10 Feb 2025 00:00:00.000 | Present |
| 4 | AP-08-002-013-014/010036 | Sunitha | 10 Feb 2025 00:00:00.000 | Present |
| 5 | AP-08-002-013-014/010038 | Sundaramma | 10 Feb 2025 00:00:00.000 | Present |

**పుల్లలచెరువు పెన్ పవర్ ఫిబ్రవరి 24**

ఉపాధి హామీలో బాల్యం ఊగిసలాడుతుంది. ఆ చిట్టిచేతులు చక్కని రాతకు, చదువుకు దూరమవుతున్నాయి. చేతిలో బలపం పట్టి చదుకోవాల్సిన చిన్నారులు మట్టి తట్టలు మోస్తూ ఉపాధి హామీ పథకంలో మగ్గిపోతున్నారు. పుల్లల చెరువు మండలం ముటుకుల గ్రామంలో ఉపాధి హామీ పథకంలో చిన్నారులను శ్రమ జీవులుగా మార్చి వేస్తున్నారు. ఇటీవల పుల్లలచెరువు మండలం ముటుకుల పంచాయతీలో కామిరెడ్డి చెరువులో ఉపాధి హామీ పని చేపట్టారు. ఈ పనిలో ఫిబ్రవరి 10వ తేదీ మస్టర్ రోల్ నెంబర్ 25371 న స్వయాన ఫీల్డ్ అసిస్టెంట్ తీసిన ఫోటోలో ఒక బాలికను పనిలోకి తీసుకువెళ్లిన ఘటన ఆల్యంగా వెలుగు చూసింది. పెరుసోముల రూపా తండ్రి కృష్ణ అనే 12 సంవత్సరాల బాలికను ఉపాధి హామీ పనిలోకి తీసుకువెళ్లి ఉపాధి హామీ పని చేయించినట్లుగా ఫోటోలు తీసి సర్వర్లో అప్లోడ్ చేశాడు. 14 సంవత్సరాలలోపు పిల్లలను పనిలోకి పెడితే ఆరు నెలల జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉంటుంది అని సమాచారం. ఈ విషయాలన్నీ తెలిసే తను నన్ను ఎవరూ ఏమి చేయలేరు అనే ధీమాతోనే బాల కార్మికులతో పనులు చేపిస్తున్నాడని గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. గతంలో హౌసింగ్ సాంక్షన్ అయిన లబ్ధిదారుల డబ్బులను తన పేరు మీద తన భార్య మీద పేరు మీద పేమెంట్ చేపించుకొన్న విషయం బయటకు వచ్చిన అతనిపై చర్యలు మాత్రం ఇంతవరకు అధికారులు తీసుకోలేదు. ఉపాధి సిబ్బంది నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. అయినా బాల కార్మికశాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. బడీడు పిల్లలు బడుల్లో చదువుకోవాలనే ఉద్దేశ్యంతో 6-14 సంవత్సరాల వరకు ప్రభుత్వం నిర్బంధ విద్యను అమలు చేస్తుంటే వాటిని అమలు పరుచడంలో అధికారులు మాత్రం విఫలమవుతున్నారు. కార్మిక, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా పనులు చేస్తున్న పిల్లలను గుర్తించేందుకు పలు సందర్భాల్లో తనిఖీలు చేపడుతున్నా అవి తూతూ మంత్రంగానే ఉంటున్నాయనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చిన్నారుల కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పెన్ పవర్
ప్రకాశం

# పుల్లల చెరువు రెవిన్యూలో సిబ్బంది కొరత

## సకాలంలో కాని పనులు -అల్లాడిపోతున్న మండల ప్రజలు



**పుల్లల చెరువు పెన్ పవర్ ఫిబ్రవరి 24**

పుల్లల చెరువు తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది కొరత వేధిస్తోంది. దీంతో పనులు ముందుకు సాగటం లేదు. పనుల కోసం వచ్చిన మండల ప్రజలు కార్యాలయం చుట్టూ రోజుల తరబడి తిరిగాల్సి వస్తోంది. పుల్లల చెరువుకి రెగ్యులర్ తహసీల్దార్ లేకపోవటం, ఆర్ఐ,ఆర్ఎస్ డిటీ, సీనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉండటం వలన ఇబ్బంది నెలకొంది. ప్రస్తుతం మార్కాపురం తహసిల్దార్ కె చిరంజీవి ఇక్కడ కూడా ఎఫ్ఏసీగా విధులు నిర్వహిస్తున్నారు. రెండూ పెద్ద మండలాలు కావటంతో రెండుచోట్ల పూర్తిస్థాయిలో విధులు నిర్వహించే అవకాశం లేకుండా పోయింది. యర్రగొండపాలెం తహసీల్దార్ బాల కిషోర్ పుల్లల చెరువు ఇంచార్జీగా కొనసాగుతూ కొద్దిరోజుల క్రితం యర్రగొండపాలెంలో ఆర్ అండ్ బీ రోడ్డు ఆన్ లైన్ చేసిన విషయంలో సస్పెండ్ కావటంతో ప్రస్తుతం ఆపోస్టు ఖాళీగా ఉంది. అప్పటి నుంచి ఆ పోస్టు ఖాళీగా ఉంది. మండలంలో విధులన్నీ డిప్యూటీ తహశిల్దార్ ఒక్కరే చూడాల్సి వస్తుంది. వీఆర్వోలు రెండుచోట్ల విధులు నిర్వహించటం వలన ప్రజలకు సరైన న్యాయం చేయలేకపోతున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో అధికశాతం అధికారులు, సిబ్బంది అందుబాటులో లేకపోవటంతో వివిధ రకాల పనుల కోసం వచ్చిన ప్రజలు సకాలంలో పనులు కాక ఇబ్బంది పడుతున్నారు. ఉన్నతాధికారులు ఈ విషయాన్ని గుర్తించి పూర్తిస్థాయిలో అధికారులు, సిబ్బందిని నియమించి మెరుగైన సేవలు సత్వరమే అందేవిధంగా చర్యలు తీసుకోవాలని పుల్లల చెరువు మండల ప్రజలు కోరుతున్నారు.



# మండల కేంద్రములో తాగునీటి ఇక్కట్లు

## ఏటా వేసవిలో ప్రజలకు తప్పని తిప్పలు
## కలగా మిగిలిన ఇంటింటికి కుళాయి
## నీటికోసం ప్రజలు ఎదురు చూపులు

**పుల్లల చెరువు పెన్ పవర్ ఫిబ్రవరి 24**

పుల్లల చెరువు మండల పంచాయతీ ప్రజలకు వేసవిలో ఏటా నీటి కష్టాలు తప్పడం లేదు. వేసవి వచ్చిందంటే భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. దీంతో మంచినీటి బోర్లు కూడా పనిచేయని పరిస్థితి. దీంతో పుల్లల చెరువు మండల పంచాయతీలల్లో ట్యాంకర్లు నీరే శరణ్యం అవుతోంది. ప్రతి ఇంటి ముందు ఆ నీటిని పట్టుకునేందుకు ఒక్కొక ఇంటి ముందు నాలుగైదు డ్రమ్ములు ఏర్పాటు చేసుకోవాల్సిన పరిస్థితి, మండలంలో నీటి సమస్యకు అద్దంపడుతోంది. పుల్లల చెరువు మండల కేంద్రములో నీటి ఎద్దడి పై తహశీల్దార్ కార్యాలయంలో ట్యాంకర్లతో నీరందించాలని డిప్యూటీ తహసిల్దార్ కి వినతి పత్రం అందించిన పుల్లల చెరువు వాసులు. నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని వారన్నారు. బోర్లు వర్షాభావంతో నీరు సక్రమంగా అందడం లేదు. దీంతో మండల కేంద్రములో తాగు నీటికి, వాడుక నీటికి ఇక్కట్లు మొదలయ్యాయి. పెరుగుతున్న వేసవి ఎండలకు నీటి సమస్య మరింత జఠిలంగా మారిందన్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోని నీళ్ళు అందించాలని ప్రజలు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో బడిపాటి ఆంజనేయులు, కాయాకోకుల విరాంజి, గోడుగు శ్రీను, కాసులునాటి సాయి శర్మ పాల్గొన్నారు.

## పర్యావరణాన్నికి ప్రమాదకారి

# బీపీసీఎల్‌కు భూములు ఇవ్వం



**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 24**

జిల్లా కలెక్టర్ ను గుడ్లూరు మండలం చేవూరు గ్రామ రైతులు ఈరోజు ప్రజా ఫిర్యాదుల విభాగం వద్ద కలిసి పర్యావరణానికి ఇబ్బంది లేని ఇండో సోలార్ కు మా వద్ద నుంచి భూములను సేకరించి ఇప్పుడు ఆ భూములను భారత పెట్రోలియం కంపెనీ లిమిటెడ్ బిపిసిఎల్ కు కేటాయించటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అర్జీ రూపంలో తెలియజేశారు. గుడ్లూరు మండలం, చేవూరు గ్రామానికి చుట్టుపక్కల ఉన్న భూములను ఇండో సోలార్ ప్రాజెక్టు కొరకు దాదాపు 13వందల ఎకరాలు భూములకు కొన్ని వర్గాల రైతులకు పరిహారము కూడా అందినది. ఇండో సోలార్ ప్రాజెక్టుకు భూములు సేకరించే సమయంలో ఉన్నత స్థాయి అధికారులు ఐదువేల ఎకరాలు కావాలని నోటిఫికేషన్ ఇస్తూ గ్రామ సభల ద్వారా మీకు ఈ ప్రాజెక్టు వలన ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని తెలియజేసారు. సోలార్ ప్రాజెక్టు పేరున మాత్రమే భూములను సేకరించారు. రైతులు గ్రామస్తులు అందరూ సోలార్ ప్రాజెక్టు వస్తే భూముల విలువ పెరిగిద్దని, జీవనోపాధి దొరుకుతుందని, ప్రాజెక్టు వలన ఎటువంటి పొల్యూషన్ పర్యావరణ ఇబ్బందులు రావు అనే ఉద్దేశంతో భూములను ఇవ్వడం జరిగినది. అయితే ఇండో సోలార్ ప్రాజెక్ట్ కొరకు సేకరించిన భూములను భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారికి కేటాయించాలని తీవ్ర ప్రయత్నంలో జరుగుతున్నాయి. చుట్టుపక్కల గ్రామస్తులు స్థానిక ప్రజలు రైతులు దళిత బడుగు బహుజన ప్రజలు ఈ నిర్ణయాన్ని ఖరాకండిగా వ్యతిరేకిస్తున్నాము. ఎందుకనగా భారత పెట్రోలియం ప్రాజెక్ట్ వచ్చినందువలన పొల్యూషన్ విపరీతంగా పెరిగి వాతావరణం ప్రభావము గ్రామ ప్రజలపై ఉంటుంది. అంటు వ్యాధులు, ఎలర్జీతో కూడిన చర్మ సంబంధిత వ్యాధులు ప్రబలుతాయి. భూగర్భ నీటి జలాలు కలుషితమై తాగునీటికి సాగునీటికి ఇబ్బందులు ఏర్పడతాయి. అంతేకాకుండా ఈ ప్రాజెక్టు వల్ల ఊర్లకు ఊర్లు ఖాళీ అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. ముఖ్యంగా పొలాలు కోల్పోయిన రైతులు, కూలీలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడవలసి వస్తుంది. ఆ చుట్టుపక్కల గ్రామాల ప్రజలపై తీవ్ర ప్రభావం ఉంటుంది. భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కు భూములను కేటాయిస్తూ దారాదత్తం చేయవద్దని విన్నవించుకుంటున్నాము అని అన్నారు ఈ కార్యక్రమంలో చేవూరు రైతులు నక్క శరత్ యాదవ్, ఈ సాయి శంకర్ ఎన్ విష్ణు,ఆర్ రామకృష్ణ డి.సురేష్, కే సునీల్, ఎన్ రాము, పత్రే సుబ్బారాయుడు, నక్క హరినాథ్, యు. సుబ్బారావు, వి. శ్రీను,ఆర్ పాపారావు, ఆర్ చెంచారావు, ఎన్ రమేషు, ఎన్ ఏసురత్నం, సిహెచ్ మోహన్, పి అనీల్, పి రవి, ఎల్ హరిబాబు, జి.పేతురు, వై శ్రీను తో పాటు వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పాశం కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



# పాపుల వీడు భైరవేశ్వర స్వామి దేవస్థానములో మహా శివరాత్రి వేడుకలు







**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 24**

ఈ నెల 26 బుధవారం నుండి గిద్దలూరు మండలము పలుపల వీడు భైరవేశ్వర స్వామి క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదిన పురస్కరించుకుని భక్తులకు ఏర్పాటు పూర్తయ్యాయని ఆలయ కమిటీ తెలిపింది శివరాత్రి సందర్భంగా రిటైర్డ్ టీచర్ బోధనపు రామిరెడ్డి ఆధ్వర్యంలో ఉదయము 10:00 నుంచి ముళ్లపాడు శ్రీనివాసులు రెడ్డి భక్త బృందముచే కోలాటం ఏర్పాటు చేయనున్నారు శివరాత్రి నాడు పలుపల వీడు క్షేత్రం నకు వచ్చి స్వామివారిని దర్శించుకుని స్వామివారి తీర్థ ప్రసాదం తీసుకుని తదుపరి కోలాట కార్యక్రమం తిలకించాలని కోరారు .భైరవేశ్వరుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు .భక్తులదర్శనార్ధం అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

## ఎబిఎం స్థలాలలో కొనుగోలు అమ్మకాలతో పాటు అక్రమ కట్టడాలను నిలిపివేయాలి

*కలెక్టర్ గ్రీవెన్స్ సెల్ లో ఫిర్యాదు చేసిన క్రైస్తవ యువత*



**బేస్తవారిపేట, పెన్ పవర్ ఫిబ్రవరి 24:**

బేస్తవారిపేట పట్టణములోని బేస్తవారిపేట గ్రామ రెవెన్యూ పరిధి లోనిసర్వే నంబర్లు 41 నుండి 50 వరకు అమెరికన్ బాప్టిస్ట్ మిషన్ కి సంబంధించిన ప్రాపర్టీ అని, రెవెన్యూ రికార్డులలో రెవ న్యూ కొంబ్ దొరవారి పేరున నమోదై ఉన్నవని, ఈ భూములు అమ్మటకు కానీ కొనుటకు గాని ఎవ్వరికి ఎలాంటి హక్కులు లేవని గతంలో చేసిన రిజిస్ట్రేషన్లు సైతం చెల్లవని మద్రాస్ హైకోర్ట్ నందు సి ఎస్ నెంబర్ 124/1994 తో నమోదైన పిటిషన్ కి ఇచ్చిన తీర్పులో పేర్కొంది అని కలెక్టర్ గ్రీవెన్స్ లో సోమవారం ఫిర్యాదు చేశారు. కావున బేస్తవారిపేట రెవెన్యూ పరిధిలోని 41 నుండి 50సర్వే నంబర్లలో రిజిస్ట్రేషన్ చేయకుండా కంభం రిజిస్టర్ కు ఆదేశాలు ఇవ్వాలని వారు ఆ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.అలాగే ఈ భూముల్లో జరిగే అక్రమ కట్టడాలను కూడా ఆపవలసిందిగా కోరుతూ ఒంగోలు కలెక్టర్ మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ తమిమ్ అన్సారీయా ను కోరారు. వెంటనే చర్యలు తీసుకునే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని తెలియజేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తోటకూరి విక్టర్ ,బుదాల ఆనంద్, కర్రా రాజారత్నం, చల్లగాలి సురేష్ ,మట్టెమల్ల ప్రవీణ్,వేశపోగు భరణి,చల్లగాలి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో పంచాయితీ కార్మికుల వినూత్న నిరసన






**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 24**

పొదిలిలో పంచాయతీ కార్మికులు సోమవారం నాడు తమ న్యాయమైన కోరికల పరిష్కారం కోసం వినూత్నమైన రీతిలో నిరసన వ్యక్తం చేశారు జిల్లా నాయకులు ఎం రమేష్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు పట్టణంలోని ప్రాంతంలో గల పాత పంచాయతీ కార్యాలయం వద్ద నుండి పంచాయతీ కార్మికులు పోస్ట్ ఆఫీస్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు అనంతరం ఆఫ్కాస్ రద్దు చేసే విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు రాసిన ఉత్తరాలను పోస్ట్ ఆఫీస్ లో అందజేశారు ఈ సందర్భంగా సిఐటియు నాయకులు రమేష్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల కు ఇబ్బందికరంగా ఉన్న ఆప్కాస్ రద్దును ప్రభుత్వమేంటని ఉపసంహరించుకోవాలని తద్వారా పంచాయతీ కార్మికులకు న్యాయం కలిగించాలని కోరారు ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకపోతే పంచాయతీ కార్మికులతో ఉద్యమం చేపట్టాల్సి వస్తుందని రమేష్ హెచ్చరించారు

## గిద్దలూరు నగర నూతన కమీషనర్‌గా శ్రీనివాసులు

**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 24**

గిద్దలూరు నూతన మున్సిపల్ కమీషనర్ ఐ. శ్రీనివాసులు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయం అధికారులు, సిబ్బంది, సచివాలయం ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి స్వాగతం పలికారు.



# పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి

**కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో నిర్వహిస్తున్న టెన్త్ స్టడీ అవర్స్ ను పరిశీలించిన ఎంఈఓ 2 బొర్ర వెంకటరత్నం.**

**ప్రధానోపాధ్యాయునికి ,సబ్జెక్టుతో ఉపాధ్యాయులకు సూచనలు సలహాలు ఇచ్చిన ఎంఈఓ.**

**విద్యార్థులు స్టడీ అవర్స్ కు హాజరవుతూ శ్రద్ధగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలి.**



**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 24**

మార్చి నెలలో నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను తీర్చిదిద్ది సన్నద్ధం చేయాలని కొమరోలు ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయునికి, సబ్జెక్టు ఉపాధ్యాయులను కోరారు. సోమవారం కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో నిర్వహిస్తున్న పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ ను ఎంఈఓ 2 వెంకటరత్నం సందర్శించి పరిశీలించారు. ఆ సందర్భంగా ఆయన విద్యార్థులు చదువుతున్న సబ్జెక్టు పై విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానం తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు ప్రతిరోజు నిర్ణీత సమయానికి స్టడీ అవర్స్ కు హాజరు కావాలని, అంతేకాక ఇంటి దగ్గర కూడా రాత్రి 10 గంటల వరకు ,ఉదయం నాలుగు గంటల నుంచి ఏడు గంటల వరకు తప్పనిసరిగా అన్ని సబ్జెక్టులు చదవాలని ఆయన సూచించారు. విద్యార్థికి పదవ తరగతి ఎంతో కీలకమైందని, ఉన్నత చదువులకు, ఉద్యోగాల కల్పనకు పదవ తరగతి మార్కులను ప్రామాణికంగా తీసుకుంటారని ,అందువల్ల విద్యార్థులు నిర్లక్ష్యం చేయకుండా అన్ని సబ్జెక్టులను సమానంగా చదువుతూ వచ్చే నెలలో జరిగే పబ్లిక్ పరీక్షలను సంతృప్తి కరంగా రాసి ,మంచి మార్కులతో ఉత్తీర్ణులై పాఠశాలకు ,తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టాలని ఆయన కోరారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, శ్రద్ధగా చదువుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడంతో పాటు వారి ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన సూచనలు సలహాలు కూడా ఇస్తూ ఉండాలని ఆయన వారికి సూచించారు. చదువులో వెనుకబడిన తరగతుల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. తరచుగా తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహిస్తూ వారికి కూడా విద్యార్థుల చదువు, భవిష్యత్తుకు సహకరించే విధంగా తమ సూచనలు సలహాలు ఇస్తూ ఉండాలని కోరారు. తమ పాఠశాలలో ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి తొమ్మిది గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుంచి ఐదు గంటల వరకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నామని, ఆ సందర్భంగా సబ్జెక్టు ఉపాధ్యాయులు పర్యవేక్షిస్తూ ఉంటారని తెలిపారు, అంతేకాక పాఠశాల సమయాల్లో కూడా పదవ తరగతి విద్యార్థులను ప్రత్యేకంగా కూర్చోబెట్టి వారిని చదివిస్తున్నట్లుగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అశ్విని కుమార్ ఎంఈఓకు వివరించారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు ,సి ఆర్ పి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు గ్రీవెన్స్ కు 63 ఫిర్యాదులు



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 24**

సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 63 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఒంగోలు తాలూకా సీఐ కె.అజయ్ కుమార్, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన, ప్రభాకర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇరిగేషన్ ఆస్తులు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

**పొదిలి ఇరిగేషన్ ఏఈ విశ్వనాథం**



**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 24**

ఇరిగేషన్ కు సంబంధించిన ఆస్తులను ఎవరు ఆక్రమించినప్పటికీ, అటువంటి వారిపై చర్యలు తప్పవని పొదిలి ఇరిగేషన్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ విశ్వనాథం హెచ్చరించారు సోమవారం నాడు ఆయన మాట్లాడుతూ పొదిలిలో ఆక్రమణలకు గురైన ఇరిగేషన్ ఆస్తులకు సంబంధించిన వివరాలను సంబంధిత శాఖలకు అందజేయడం జరిగిందన్నారు అలాగే ఆస్తులను కబ్జా చేసిన వారికి మునిసిపల్ శాఖ నుండి నోటీసులు కూడా వెళ్లడం జరిగిందన్నారు పొదిలిలోని ఇరిగేషన్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని పరిపాలన సౌలభ్యం కోసం ఒంగోలుకు తరలించడం జరిగిందన్నారు ప్రస్తుతం పొదిలిలో ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయం కొనసాగుతుందన్నారు రైతులు సాగునీటిపరంగా ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకుని వచ్చే సమస్యను పరిష్కరించుకోవాలని ఏ ఈ విశ్వనాథం సూచించారు కొత్త రెడ్డిపాలెం నుండి నాగార్జునసాగర్ కాలువ ద్వారా పొదిలి పెద్ద చెరువుకు పైపుల ద్వారా నీటిని నింపే పథకం కు సంబంధించి ఇప్పటివరకు సుమారు 10 కోట్ల రూపాయల పనులు జరిగాయని, ఆర్థిక అనుమతులు రాగానే మళ్లీ ఆ పథకం పనులను చేపట్టడం జరుగుతుందని ఏఈ విశ్వనాథం చెప్పారు.

# ఆప్కాస్ రద్దు వద్దు

## మున్సిపల్ కార్మికుల పోస్ట్ కార్డు ఉద్యమం



**కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 23**

ఆప్కాస్ వల్ల గత నాలుగు సంవత్సరాలు మున్సిపల్ కార్మికులు ఊపిరి పీల్చుకున్నారని దళారీ వ్యవస్థ లేకుండా ప్రతి నెల మునిసిపల్ కార్మికులకు జీతం ఒకటి రెండు తేదీలలో కార్మికుల అకౌంటు లో జమ అవుతున్నాయని ఇంత పారదర్శకంగా ఉన్న ఆప్కాస్ ను కాదని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం సరికాదని ఒంగోలు నగర పాలక సంస్థ మునిసిపల్ పారిశుద్ధ్య,ఇంజనీరింగ్ విభాగ సంఘం కార్యదర్శి కొర్నేపాటి శ్రీనివాసరావు అన్నారు. ఆప్కాస్ రద్దు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తు సోమవారం పారిశుద్ధ్య కార్మికులు పోస్ట్ కార్డులో తమ అభిప్రాయాన్ని వ్రాసి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కు పోస్ట్ చేశారు. యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ గత 17 రోజులు సమ్మె కాల జీవోలు రాక మునిసిపల్ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతుంటే కార్మికులపై ఈ పిడుగు లాంటి వార్తను జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకురాలు కే సామ్రాజ్యం యు కుమారి, కే మోహన్ రావు, నగర కార్యదర్శి టీ విజయమ్మ, జి నరసింహం, భారతి,ఆమని, అనిత, ప్రవీణ్, వై రవి, ఏం బాబు, బి అరుణ, ఎస్ కోటేశ్వరరావు,దివ్య, కే వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ పరీక్షా ఫలితాలలో
# శ్రీ హర్షిణి విద్యార్థుల ప్రభంజనం



ఎస్. ధర్మపావని(COMP) ఎం.పార్వతి MATHS ఈ.హైమావతి (PHY) జి.రోహిణి(BBA) కె.తేజశ్రీ (BA) కే.మేఘన (BCA) ఏ.కార్తీక్(BCOM)

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 24**

ఆంధ్రకేసరి యూనివర్సిటీ పరిధిలో జరిగిన మూడవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలు శనివారం విడుదల అయినాయి. అందులో శ్రీ హర్షిణి డిగ్రీ విద్యార్థులు యూనివర్సిటీ మొదటి ర్యాంకు సాధించి విజయ ధంకా మోగించారు. బిఎస్సి కంప్యూటర్స్ విభాగంలో ఎస్ ధర్మ పావని 9.46 గ్రేట్ పాయింట్లతో మొదటి స్థానం సాధించారు. ఆర్ వైష్ణవి 9.20 పాయింట్లతో రెండవ స్థానం, వై హరిప్రియ 9.13 పాయింట్లతో మూడవ స్థానం సాధించారు. బి సి ఏ విభాగంలో కే మేఘన 9.22 గ్రేట్ పాయింట్లతో మొదటి స్థానం, ఎస్కే సోఫియా 9.13 పాయింట్లతో రెండవ స్థానం మరియు కే గోవిందమ్మ తొమ్మిది పాయింట్లతో మూడో స్థానం సాధించారు. బీకాం కంప్యూటర్స్ విభాగంలో ఏ కార్తీక్ 8.8 2 గ్రేట్ పాయింట్లతో మొదటి స్థానం, డి భువనేశ్వరి 8.63 పాయింట్లతో రెండవ స్థానం, రత్నకుమారి 8.4 3 పాయింట్లతో మూడవ స్థానం సాధించారు. బీఎస్సీ ఆక్వా కల్చర్ విభాగంలో పి నవీన్ కుమార్ 8.75 పాయింట్లతో మొదటి స్థానం, డి సరస్వతి 8.12 పాయింట్లు రెండవ స్థానం, భాగ్యరాజు 7.95 పాయింట్లతో మూడో స్థానం సాధించారు. బీఎస్సీ ఫిజిక్స్ విభాగంలో ఈ హైమావతి 8.45 పాయింట్లతో మొదటి స్థానం సాధించారు. బీఎస్సీ కెమిస్ట్రీ విభాగంలో ఎస్కే నాగిని 7.97 పాయింట్లతో మొదటి స్థానం, ఏ ప్రవళిక 7.54 పాయింట్లతో రెండవ స్థానం, పి వెంకట యశ్వంత్ రెడ్డి 7.46 గ్రేడ్ పాయింట్లతో మూడవ స్థానం సాధించారు. బి బి ఏ విభాగంలో జి రోహిణి 8.5 గ్రేడ్ పాయింట్లతో మొదటి స్థానం, ఎం లహరి 8.48 పాయింట్లతో రెండవ స్థానం, డి సిద్ధార్థ 8.18 పాయింట్లతో మూడో స్థానం సాధించారు. బీఎస్సీ జువాలజీ విభాగంలో ఎన్ రాయ 8.7.లతో మొదటి స్థానం, ఎస్కే జరిష్మా బేగం 8.5 పాయింట్లతో రెండవ స్థానం, సిహెచ్ లక్ష్మీ రూప 8.33 పాయింట్లతో మూడవ స్థానం సాధించారు. బీఎస్సీ మ్యాథమెటిక్స్ విభాగంలో ఎం పార్వతి 8.83 పాయింట్లతో మొదటి స్థానం, జి వెలుగొండమ్మ 8.24 పాయింట్లతో రెండవ స్థానం, ఈ ప్రవీణ్ కుమార్ 8.16 గ్రేడ్ పాయింట్లలో మూడవ స్థానం సాధించారు. బీఎస్సీ బోటనీ విభాగంలో ఈ జాహ్నవి 7.76 గ్రేడ్ పాయింట్లతో మొదటి స్థానం, బి నాగలక్ష్మి 7.75 పాయింట్లతో రెండవ స్థానం, బి వర్షిని 7.7.లతో మూడవ స్థానం సాధించారు. బిఏ విభాగంలో కె తేజశ్రీ 8.15 పాయింట్లతో మొదటి స్థానం, టి మల్లికార్జున్ 7.65 పాయింట్లు రెండవ స్థానం, ఎస్ వసంత్ కృష్ణ 7.57.లతో మూడవ స్థానం సాధించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, ప్రిన్సిపల్ దాది ఆంజనేయులు, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి, ఏఓ యాంకర్ శ్రీనివాసరావు, గిరీష్, ప్రతాప్, శంకర్, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే సోదరుని మర్యాద పూర్వకంగా కలిసిన కమీషనర్



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 24**

గిద్దలూరు నగర పంచాయతీ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఐ. శ్రీనివాసులు సోమవారం ఉదయం గిద్దలూరు పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమీషనర్ శ్రీనివాసులు శాలువా తో కృష్ణ కిషోర్ ను ఘనంగా సత్కరించారు.

## మీకోసం కార్యక్రమానికి మూడు అర్జీలు

**భూ సమస్యలు పరిష్కరించాలంటూ అర్జీలు దాఖలు చేసిన రైతులు**

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని హాజరైన ఎంపీడీవో పలు శాఖల అధికారులు.**



**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 24**

కొమరోలు లోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమానికి మూడు అర్జీలు అన్యాయాన్ని తాసిల్దార్ భాగ్యలక్ష్మి తెలిపారు కొమరోల్లోని తాసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు ఆ సందర్భంగా రైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను అర్జీల రూపంలో సమర్పిస్తున్నారు కాదా ఈనెల 24వ తేదీ సోమవారం నిర్వహించిన ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమానికి భూ సమస్యల పరిష్కారం కోరుతూ మూడు అర్జీలు అందాయని తాసిల్దార్ తెలిపారు వాటిని పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు ఆ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలితోపాటు మన శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పొదిలిలో సత్రం ఆధునీకరణ పనులను పరిశీలించిన గునుపూడి



**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 24**

పొదిలిలో జరుగుతున్న సత్రం ఆధునీకరణ పనులను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు గునుపూడి భాస్కర్ సోమవారం నాడు పరిశీలించారు పట్టణంలోని చిన్న బస్టాండ్ ప్రాంతంలో గల అయ్యప్ప స్వామి గుడి పక్కన ఉన్న గునుపూడి భాస్కర్ కుటుంబీలకు చెందిన సత్రాన్ని ప్రజలు, ప్రయాణికుల సౌకర్యార్థం 19 73 లో గునుపూడి చెంచయ్య గారి చేత ఏర్పాటు చేయడం జరిగింది ఆ సత్రాన్ని గునుపూడి భాస్కర్ కుటుంబీకులు ఆధునీకరణ చేపట్టారు అందులో భాగంగా జరుగుతున్న పనులను గునుపూడి భాస్కర్, అతని సోదరుడు గునుపూడి మధుసూదన్ లు స్వయంగా పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో భాస్కర్, మధుసూదన్ ల తో పాటు అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు బొగ్గవరపు సుబ్బారావు, సామి రాజా, కాకుమాని రాఘవరావు, సామీ పద్మావతి తదితరులు పాల్గొన్నారు

## కూండ్ల వారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న దారపనేని, నూతంగి





**పెన్ పవర్, పామూరు, ఫిబ్రవరి24.**

ప్రముఖ వ్యాపారవేత్త డైరీ వాల్స్ ఐస్ క్రీమ్స్ అధినేత కూండ్ల రామకృష్ణ, శ్రీమతి శ్యామల దంపతులు విజయవాడలోని ప్రగతి నగర్ లో నూతన గృహప్రవేశం లోకి శుభారంభం చేశారు.ఈ సందర్భంగా కూండ్ల రామకృష్ణ, శ్రీమతి శ్యామల దంపతులు, కుమారుడు కూండ్ల రవీంద్రబాబు, ధనలక్ష్మి దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని కూండ్ల వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నూతంగి వెంకటనారాయణ, నరసింహారావు, సూర్యనారాయణ, లక్ష్మీనారాయణ, దారపనేని కృష్ణ, విజయవాడ 42వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పొనుగుబాటి వెంకటసుబ్బయ్య, మేడసాని వెంకటేశ్వర్లు, కోయ మహేంద్ర, పోకా గోపాల్, పోక వ బంధుమిత్రులు, కల్లూరి వారి బంధుమిత్రులు, కూండ్ల వారి బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# పి సర్వే ను వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా**






**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 24**

పి సర్వే ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులో అభివృద్ధి కార్యక్రమాలపై ఆమె వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి ఒకటో తేదీన పెన్షన్ ల పంపిణీ ఉంటుందని, రెండో తేదీ ఆదివారం అయినందున ఈ సర్వేను ఈ వారం లోనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో సచివాలయ సిబ్బంది మరింత చురుకుగా పని చేయాలని ఆమె దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా పెన్షన్ ల పంపిణీ సమయంలో నగదు విషయంలో జాగ్రత్తగా ఉండాలని సచివాలయ సిబ్బందిని హెచ్చరించారు. లబ్ధిదారులతో నిర్లక్ష్యంగా ప్రవర్తించినా సహించబోమని స్పష్టం చేశారు. ఎంఎస్ఎంఈ సర్వే మార్చి 15 వాటికి పూర్తి చేయాలని చెప్పారు. ఉపాది హామీ పథకంలో ఫారం పాండ్స్ తవ్వకాలపై మరింత దృష్టి పెట్టాలని కలెక్టరు అన్నారు. లేబర్ మొబిలైజేషన్ పైనా, సగటు వేతనం పెంపు పైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా ఇంకుడు గుంతలను కూడా త్వరగా పూర్తి చేసేలా పర్యవేక్షించాలని చెప్పాడు. గృహ నిర్మాణ పదకంలో లబ్దిదారులు వేగంగా ఇళ్ళు నిర్మించుకునేందుకు అవసరమైన పొజిషన్ సర్టిఫికెట్లను త్వరగా మంజురు చేయాలని కలెక్టరు ఆదేశించారు. ఇళ్ళ నిర్మాణంలో స్పష్టమైన పురోగతి ఉండాలని చెప్పారు. బడుగు బలహీన వర్గాల వారికి ప్రభుత్వం అదనంగా ఇచ్చే ఆర్థిక సహాయం పై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలలో పారిశుద్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఎస్ డబ్ల్యూపీసీ షెడ్ల నిర్వహణ, తాగు నీటి ఫ్లోరినేషన్ విషయాలలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని స్పష్టం చేశారు. ఈ సమావేశం లో డిఆర్ఓ చిన ఓబులేసు, డి.పి.ఓ వెంకట నాయుడు, జడ్పీ సిఇఓ చిరంజీవి, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, డ్వామా పిడి జోసఫ్ కుమార్, జిల్లా పరిశ్రమల కేంద్ర జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ శంకరరావు, సిఇఓ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానాన్ని వైద్యులు సిబ్బంది నేర్చుకోవాలి

**- జి జి హెచ్ సూపరింటెండెంట్**



**కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 23**

అధునాతన వైద్య పరికరాలు వాటిని ఉపయోగించే సాంకేతిక పరిజ్ఞానాన్ని వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా నేర్చుకోవాలని, అప్పుడే అత్యవసర పరిస్థితుల్లో రోగినికాపాడే సామర్థ్యం వస్తుందని జి జి హెచ్ సూపరింటెండెంట్ డా టి జమున పేర్కొన్నారు. జి జి హెచ్ లో సైరిక్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమర్జెన్సీ ఎక్విప్మెంట్ మేనేజ్మెంట్ పై నిర్వహించిన వర్క్ షాప్ ను ఆమె ప్రారంభించారు. పరికరాల పని తీరును తెలుసుకుని, వాటి నిర్వహణ ఎంతో ముఖ్యమని నర్సింగ్ సిబ్బందికి ఉద్బోధించారు. డివిజన్ మేనేజర్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ పరికరాలు అందుబాటులో వుంచటం మాత్రమే కాకుండా పీరియాడికల్ గా సిబ్బందికి శిక్షణ ఇస్తామని అప్డేట్స్ అవ్వాల్సిన అవసరం గుర్తించి తమ సంస్థ ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అనంతరం సైరిక్స్ సిబ్బంది వెంటిలేట ర్, డిఫాబ్యులేటర్ పని తీరు సాంకేతిక సమస్యలను అధిగమించడం లాంటి అంశాలపై అవగాహన కల్పించారు. సిబ్బంది అనుమానాలను నివృత్తి చేశారు. జి జి హెచ్ విభాగ ఇంజనీర్స్ సురేష్ , జిల్లా ఇంచార్జ్ సురేష్ బాబు రిసోర్స్ పర్సన్స్ గా వ్యహరించారు. బయోమెడికల్ టెక్నీషియన్ శరత్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# యువ ప్రగతి పథం

**స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ**



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 24**

యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ సభ్యుల సొంత నిధులతో గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని సాంఘిక సంక్షేమశాఖ బాలికలవసతి గృహంలో ఇంటర్ చదువుతున్న +60 మందిణ విద్యార్థినులకు సోమవారం నాడు పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆ సంస్థ అధ్యక్షులు వేణు గోపాల్ మాట్లాతూ మార్చి ఒకటి నుండి 20 తేది వరకు జరుగనున్న ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు అనవసర భయాందోళనలు ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని చిన్ననాటి నుండి ఆత్మ విశ్వాసం మనోధైర్యాన్ని అలవర్చుకొని ఫలితాల గురించి కాకుండా చేయాల్సిన పనిపై దృష్టి సారిస్తే ఒత్తిడి దరి చేరకుండా ఉంటుందని ఎప్పటికప్పుడు మనం చేసిన పొరపాట్లను సరిదిద్దుకొని ముందుకు సాగితే ఉన్నత స్థాయికి చేరుతారన్నారు జన్మనిచ్చిన తల్లిదండ్రులు దగ్గరకు తీసుకొని భుజం తట్టి శభాష్ అని మనం విద్యను అభ్యసించిన పాఠశాల కళాశాలలో జరుగుతు న్న కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా వెళ్లగలగాలని జనంపోటి పడి మన సంతకం ఆట్మోగ్రాఫ్ తీసుకోవాలని విద్య పూర్తి కాకుండా వివాహం చేసుకోకూడదని వివాహం విద్యకు ఆటంకం కలిగిస్తుందని పరీక్షలకంటే విలువైన బంగారు జీవితం చాల ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ జయమ్మ సంస్థ సభ్యులు కుశాంత్ రెడ్డీ రత్నం శ్రీనివాసులు నరేంద్ర రెడ్డీ సమీర్ భార్గవ్ శ్రీనివాస రెడ్డి కాశయ్య నయాబ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఉగ్ర ఆదేశాలతో మంచినీటి బావిని శుభ్రం చేసిన అధికారులు





**సి యస్ పురం, పెన్ పవర్, ఫిబ్రవరి 24**

సి యస్ పురం పట్టణం నకు త్రాగునీరు సరఫరా చేయు జెండా బావి ని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఇటీవల సి యస్ పురం పర్యటించిన సందర్భంలో మంచినీటి సరఫరా జెండా బావి దగ్గరకు వెళ్లి పరిశీలించి ఆకస్మిక తనిఖీ నిర్వహించగా జెండా బావి అపరిశుభ్రంగా ఉన్నదని వెంటనే శుభ్రం చేయడంతో పాటు క్లోరినేషన్ సక్రమంగా జరిగేలా చూడాలని అలాగే శుభ్రం చేసిన ఫోటోలను నాకు పంపించాలని గ్రామీణ నీటి సరఫరా మరియు పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఉగ్ర ఆదేశాలతో స్పందించిన అధికారులు త్రాగునీరు సరఫరా చేయు జెండా బావి ప్రాంతము మరియు బావి నందు శుభ్రపరిచి క్లోరినేషన్ సక్రమంగా నిర్వహించి గ్రామంలోని త్రాగునీటి సమస్యను పరిష్కరించారు ఈ కార్యక్రమంలో సి యస్ పురం పంచాయితీ సర్పంచ్ శ్రీమతి శ్రీరామ పద్మావతి, పంచాయతీ కార్యదర్శి వి బ్రహ్మానంద రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు బొబ్బూరి రమేష్, బత్తుల వెంకటాద్రి మరియు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# 19 విడత పీఎం కిసాన్ నగదు రైతుల అకౌంట్‌కు జమ



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 24**

19 వ విడత పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమం బీహార్ రాష్ట్రం లోని భాగళపూర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులను ఉద్దేశించి మాట్లాడి, 19 వ విడత పీఎం కిసాన్ నగదు రైతుల అకౌంట్ కి జమ చేశారు .ఈ కార్యక్రమాన్ని రైతులకు లైవ్ లో చూపించి ఈ పథకం యొక్క ఉద్దేశ్యం రైతులకు వ్యవసాయం లో పెట్టుబడి సాయంగా(మొదటి విడత జూన్-జూలై మాసాల్లో విత్తనాలు కి, రెండో విడత అక్టోబర్ లో పురుగు మందులు పిచికారీ కి, మూడో విడత జనవరి -ఫిబ్రవరి లో హార్వెస్టింగ్ కి ) ఉపయోగ పడుతుంది అని సహాయ వ్యవసాయ సంచాలకులు, గిద్దలూరు డి. బాలాజీ నాయక్ రైతులకు వివరించారు, గిద్దలూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో గిద్దలూరు, రాచర్ల, కొమరోలు, బెస్తవారిపేట మండలం లోని రైతులకు 19 వ విడత లో మొత్తం 26272 మంది రైతులకు రూ. 5.25 కోట్ల రూపాయలు జమచేయడం జరిగిందని తెలిపారు. తర్వాత మండల వ్యవసాయాధికారి, గిద్దలూరు విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ శాఖ ద్వారా ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం జరుగుతుందని రైతులు అందరూ ప్రభుత్వం ఇచ్చే ప్రత్యేక గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో సాంకేతిక వ్యవసాయాధికారి షేక్ మహబూబ్ బాషా, గ్రామ వ్యవసాయ నాయకులు సుభాని,కాసిం , రైతులు పాల్గొన్నారు.

# శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానం ఆదాయం రూ. 1,37,916/-

**సి యస్ పురం, పెన్ పవర్, ఫిబ్రవరి 24**

సి యస్ పురం మండలంలోని మిట్టపాలెం గ్రామంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నారాయణస్వామి దేవస్థానము నకు ఆదివారం ఆదాయం రూ. 1,37,916/- లు వచ్చినట్లు శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు తెలిపారు పూజా టిక్కెట్లు అమ్మకం ద్వారా ఆదాయం రూ.39,500/-, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా ఆదాయం రూ. 26,130/- అన్నదానం విరాళముల ద్వారా ఆదాయం రూ. 31,670/-, ఇతర విరాళముల ద్వారా ఆదాయము రూ.40,616/- అన్నదానమునకు పామూరు వాస్తవ్యులు గాజులపల్లి వెంకటేశ్వర్లు కుమారుడు హేమేంద్ర రూ.11,001లు ఇచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.




# అల్లినగరం హైస్కూల్లో ఘనంగా టెన్త్ విద్యార్థుల వీడ్కోలు వేడుకలు

*పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలి.*

*పాఠశాల గత చరిత్రను తిరగరాసి కొత్త చరిత్రను సృష్టించే విధంగా నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి.*

*అల్లినగరం హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీ ఏర్పాటు చేసిన తొమ్మిదవ తరగతి విద్యార్థులు.*

*టెన్త్ విద్యార్థులను భావోద్వేగంతో ఆశీర్వదించిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు.*






**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 24**

కొమరోలు మండలం అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్లో సోమవారం నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ, సాంస్కృతి కార్యక్రమాలు ఆనందోత్సవాలతో భావోద్వేగాలతో సాగాయి. ఆ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు పలికేందుకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి ఆధ్వర్యంలో గణితం ఉపాధ్యాయులు ఎస్ చంద్రమోహన్ పర్యవేక్షణలో కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ముందుగా విద్యార్థులు కులమతాలకు అతీతంగా ఆ పాఠశాలలో ఏర్పాటుచేసిన సరస్వతీ దేవి విగ్రహానికి పూజలు చేసి అక్కడే తీపి గుర్తుగా ఫోటోలు తీయించుకున్నారు .అనంతరం వేదికపై విద్యార్థులు ఏర్పాటుచేసిన భారీ కేకును ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి, ఆ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల కేరింతలు ఆనందోత్సవాల మధ్య కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి మాట్లాడుతూ వచ్చే నెలలో జరగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేశామని, అందువల్ల విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడిలకు, భయాందోళనకు గురికాకుండా అన్ని సబ్జెక్టుల పరీక్షలను సంతృప్తికరంగా వ్రాసి అత్యుత్తమ మార్పులతో పాస్ కావడమే కాకుండా, పాఠశాలకు నూరు శాతం ఉత్తీర్ణత సాధించి పెట్టాలని కోరారు. పాఠశాల స్థాపించి 63 సంవత్సరాల చరిత్రను ఈ సంవత్సరం టెన్త్ విద్యార్థులు తిరగరాసి కొత్త చరిత్రను సృష్టించాలని ఆయన ఆకాంక్షించారు .విద్యార్థుల జీవితానికి పదవ తరగతి మైలురాయి అని, టెన్త్ మార్కులు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని ఆయన తెలిపారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ తో ఎలాంటి అసాధ్య కార్యక్రమాలను అయినా సుసాధ్యం చేయవచ్చని ఆయన విద్యార్థులకు సూచించారు .పబ్లిక్ పరీక్షలు అంటే భయపడవలసిన అవసరం లేదని ,సంవత్సరం పాటు చదివిన సబ్జెక్టుకు సంబంధించిన ప్రశ్నలే పబ్లిక్ పరీక్షల్లో కూడా అవే వస్తాయని, ఇప్పటికే పాఠశాలలో నిర్వహించిన అనేక పరీక్షలలో విద్యార్థులు మంచి మార్కులు సాధించారని ,అందువల్ల పబ్లిక్ పరీక్షలు అంటే భయాందోళన లేకుండా నిర్భయంగా ప్రశాంత వాతావరణంలో రాయగలిగితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు అని అంటూ విద్యార్థులు అందరిని ఆలింగనం చేసుకుంటూ భావోద్వేగంతో వారిని ఆశీర్వదించారు, విద్యార్థులు కూడా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు పాదాభివందనాలు చేస్తూ పాఠశాలను వదిలి వెళ్ళవలసి వస్తున్నందుకు భావోద్వేగానికి గురయ్యారు .ఆ దృశ్యాలు చూపరులకు కంటతడి పెట్టించాయి. పాఠశాలలో ఐదు సంవత్సరాలు పాటు తమతో కలిసి మెలిసి ఉంటూ చదువుకున్న పదో తరగతి విద్యార్థులు పాఠశాలను వదిలి వెళ్ళవలసి రావటం తమ అందరికీ ఎంతో బాధను కలిగిస్తున్నదని, అయినప్పటికీ విద్యార్థులు భవిష్యత్తు చదువుల వైపు వెళుతున్నారనే ఆనందంతోనే వారికి వీడ్కోలు పలుకుతున్నట్లుగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తెలిపారు.





తాము పాఠశాల నుంచి వెళుతున్నప్పటికీ పాఠశాలను, తమకు విద్య, క్రమశిక్షణ ,వినయం ,సత్ప్రవర్తన నేర్పిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను జీవితంలో ఎన్నటికీ మరిచిపోలేమని, ఇలాంటి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు లభించటం మా పూర్వ జన్మ సుకృతం అని, జీవితాంతం వారికి రుణపడి ఉంటామని , తమ తల్లిదండ్రుల వల్లే ఉపాధ్యాయులు కూడా తమను ఎంతో ఆదరించి చదువులు చెప్పారని అంటూ విద్యార్థులు కన్నీళ్ల పర్యంతమయ్యారు. ఆ పాఠశాల గణితం ఉపాధ్యాయులు ఎస్ చంద్రమోహన్ శిక్షణలో శిక్షణ పొందిన బాల బాలికలు ప్రదర్శించిన అనేక సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. సాంస్కృతి కార్యక్రమాలు ప్రారంభం నుంచి ముగిసేంతవరకు విద్యార్థులందరూ కేరింతలు కొడుతూ ఆనందోత్సవాలను పంచుకున్నారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఎన్వి నారాయణ, కోటేశ్వరరావు, సుజాత ,చంద్రమోహన్, ప్రకాశరావు ,శివరాం, గురువయ్య, బోధనేతర సిబ్బంది ఫకీరయ్య, అశ్వినీ దేవి విద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తవనం,పమిడి లకు సిపిఎం నివాళులు



**కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 23**

నిస్వార్థ ప్రజా నాయకులు, సిపిఎం పార్టీ మాజీ జిల్లా కార్యదర్శులు తవనం చెంచయ్య , పమిడి కోటయ్య ల వర్ధంతులను పురస్కరించుకొని వారి చిత్ర పటాలకు సీనియర్ నాయకులు జాలా అంజయ్య, పూనాటి ఆంజనేయులు పూలమాలు వేసి నివాళులర్పించారు. స్థానిక సుందరయ్య భవనంలో కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు వై సిద్దయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు అగ్ర నాయకుల్లో పమిడి కోటయ్య, తవనం చెంచయ్య ముఖ్యులన్నారు. ప్రకాశం జిల్లాలో కమ్యూనిస్టుపార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు. కూలి పోరాటాలు, భూ పోరాటాలు, విస్తృతంగా నడిపారని అన్నారు. వారు సాధారణ, నిరాడంబర జీవితాన్ని గడిపారని అన్నారు.వారి స్ఫూర్తితో ఇప్పటివరకు కమ్యూనిస్టు ఉద్యమం లోనే కొనసాగుతున్నామని అన్నారు. 1964లో కమ్యూనిస్టు పార్టీ చీలినప్పుడు సిపిఎం లోనే వీరు కొనసాగారని అన్నారు. జిల్లాలో సిపిఎం ఉద్యమాన్ని నిర్మించడానికి ఈ ఇద్దరు నాయకులు విశేష కృషి చేశారన్నారు. ఒంగోలు పట్టణంలో సిపిఎం ను నిలబెట్టే కృషిలో భాగంగా ప్రభులింగాచారి, మాజీ ఎమ్మెల్యే సూధనగుంట సింగయ్య, నాగిశెట్టి రంగారావు, వీరితో పాటు మన్నేపల్లి కోటేశ్వరావు సైకిల్ వేసుకొని సిపిఎం జెండా కట్టుకొని ప్రజాశక్తి పత్రిక ని పంపిణీ చేసే వారని అన్నారు.ఆ రోజుల్లో కొద్దిమందితో ప్రారంభమైన కమ్యూనిస్టు ఉద్యమం నేడు జిల్లాలో బలమైన ఉద్యమంగా నిర్మించడంలో వీళ్ళ కృషి విస్తృతమైందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీవి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు,జిల్లా కమిటీ సభ్యులు జి రమేష్ ,పీ కల్పన, కే రమాదేవి, బి రఘురాం,పార్టీ సీనియర్ నాయకులు.జి నరసయ్య , ఎస్ నరసింహారావు, సత్యం మాస్టర్, ప్రజా సంఘాల నాయకులు , నగర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సందాని అకాలమరణం బాధాకరం

## మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



**సి యస్ పురం,పెన్ పవర్, ఫిబ్రవరి 24**

కనిగిరి పట్టణానికి చెందిన షేక్ సందాని అకాలమరణం బాధాకరమని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు.సందాని సోమవారం గుండెపోటు తో మృతి చెందారు.విషయం తెలుసుకున్న కదిరి బాబురావు వారి కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి సంతాపం తెలియజేశారు. ఎక్కడా కనిపించిన బాబన్న అంటూ నవ్వుతూ ఆప్యాయంగా మాట్లాడేవాడిని గుర్తు చేసుకున్నారు .టీడీపీ లో తన వెన్నంటే ఉండి తన విజయానికి కృషి చేసారని అన్నారు .సందాని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి,ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్ధిస్తున్నట్లు తెలిపారు.

# అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి - జిల్లా కలెక్టర్





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 24**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో గ్రీవెన్సు కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదక లో వచ్చే ప్రతీ అర్జీకి అర్ధవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్ధవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని. అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. వచ్చిన అర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితిల్లోనూ అర్జీలు పెండింగ్ ఉండరాదని అధికారులకు స్పష్టం చేశారు. అధికారులు ప్రతి రోజు లాగిన్ అయి ఆన్ లైన్ లో వచ్చిన వినతులను చూడాలని, అలాగే వచ్చిన అర్జీలకు సరైన పరిష్కారం చూపుతూ, రీ ఓపెన్ కేసులు రాకుండా చూడాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, పార్ధసారథి జాన్సస్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో కూచిపూడి జానపద నృత్య ప్రదర్శన

### ప్రేక్షకులను అలరించిన జానపద నృత్యం, భక్తి గీతాలు








**సి యస్ పురం, పెన్ పవర్, ఫిబ్రవరి 24**

సి యస్ పురం మండలం మిట్ట పాలెం గ్రామంలో వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో 67వ సప్తాహ్నిక మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో సందర్భముగా శ్రీ నారాయణ స్వామి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, శ్రీ నారాయణస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో కడప జిల్లా విజయదుర్గ కల్చరల్ అసోసియేషన్ వారిచే అంధుల పాటకచేరి, చందు డాన్స్ అకాడమీ ఒంగోలు వారిచే కూచిపూడి జానపద నృత్య ప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా అంధుల పాటకచేరి ఘంటసాల పాడిన భక్తి పాటలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు కూచిపూడి జానపద నృత్య ప్రదర్శనలో వైవిధ్య భరిత జానపద కళ అందులో సంగీతము వాయిద్యము, భక్తి పాటలతో ప్రదర్శిస్తూ ప్రేక్షకులని భక్తులను ఎంతగానో అందరిని ఆకట్టుకున్నాయి సంగీత నూతన ప్రదర్శనలతో కూచిపూడి జానపద నృత్య కళాకారులు అద్భుతముగా ప్రదర్శించిన నటన ప్రేక్షకుల్ని మైమరిపించాలి కూచిపూడి జానపద నృత్య ప్రదర్శించిన కళాకారులను శ్రీ నారాయణ స్వామి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న నారాయణ, ఈవో గిరిరాజు నరసింహ బాబు, నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి, కొమ్మినేని వెంకట్రావు, ఆలయ సిబ్బంది , భక్తులు, గ్రామస్తులు పలువురు అభినందించారు

## డాక్టర్ సమయ సేవలు మరువలేనివి!!

**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి24**

గిద్దలూరు మండలం లో సంజీవ రావు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ విధులు నిర్వహిస్తున్న డాక్టర్ షేక్. సుమయ కు మాస్టర్ ఆఫ్ సర్జరీ ప్రసూతి – గైనకాలజీ విభాగంలో ఉన్నత చదువులు చదవడానికి వెళ్తున్న సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది సోమవారం ఘనంగా వీడ్కోలు సన్మాన సభ నిర్వహించారు . ఏ సందర్భంగా పలువురు వైద్య సిబ్బంది , పౌరులు మాట్లాడుతూ ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి సమయంలో ఒక మహిళ అయి కూడా ధైర్యంగా ముందుకు వెళ్లి తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఎంతోమందికి వైద్య సేవాలందించి పునర్జన్మ కల్పించిందని. గిద్దలూరు మారుమూల ప్రాంతంలో పేద ప్రజలకు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తన లక్ష్యంగా పెట్టుకు పనిచేసిన వైద్యురాలని ఆమె సేవలను కొనియాడారు . ప్రతి మహిళ మూర్తికి స్ఫూర్తిదాయకంగా నిలిచిందని .ఆమె చేసిన సేవలు గిద్దలూరు ప్రజలు ఏప్పటికీ మరువలేనివన్నారు. అనంతరం వైద్య సిబ్బంది అందరూ కలిసి డాక్టరమ్మకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, పలువురు ప్రజలు పాల్గొన్నారు.



# డిగ్రీ ఫలితాలలో శ్రీ వివేక విద్యార్థుల ప్రతిభ




**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 24:**




ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వారు ప్రకటించిన రెండవ సంవత్సర మూడో సెమిస్టర్ ఫలితాలలో బి ఆర్ ఆక్స్ఫర్డ్ వారి శ్రీ వివేక డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు సాధించిన అద్భుత ఫలితాలు సాధించినట్లు ఆక్స్ఫర్డ్ విద్యా సమస్యల చైర్మన్ ఉన్నం భాస్కర్ రావు తెలిపారు. బీసీఏ విభాగము నందు సిహెచ్ నీరజ 95శాతం శాతంతో కాలేజీ ప్రథమ స్థానం సాధించింది. కే యమునా 91శాతం ద్వితీయ స్థానం సాధించడం జరిగినది బీఎస్సీ విభాగము నందు 94శాతం శాతంతో జి కీర్తన ఫస్ట్ సాధించింది 94శాతం శాతంతో ద్వితీయ స్థానం సాధించడం జరిగినది. బీకాం విభాగము నందు జె శ్రావణి ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు. అలాగే అధిక శాతం లో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినారు ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను బిఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాలభాస్కరరావు, బెజవాడ నరేంద్రబాబు , ప్రిన్సిపల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, ఎకడమిక్ ఇంచార్జ్ డి శ్రీనివాసులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. గణితం నందు 100/100 సాధించిన విద్యార్థిని జి కీర్తన కంప్యూటర్ ఆర్గనైజేషన్ నందు 100/100 సాధించిన విద్యార్థిని పి శ్రీహిత కంప్యూటర్లో డిబిఎంఎస్ నందు 96/100 మా విద్యార్థిని సిహెచ్ నీరజ అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు అని తెలిపారు.

## శ్రీ భైరవేశ్వర స్వామి దేవస్థానం-భైరవకోన

# భైరవకోనలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పరిశీలన





**సి యస్ పురం, పెన్ పవర్, ఫిబ్రవరి 24**

సి యస్ పురం మండలంలోని ప్రముఖ పర్యాటక శైవ క్షేత్రమైన భైరవకోన లో మహాశివరాత్రి పండుగ ఏర్పాట్లన ఈవో డి. వంశీకృష్ణారెడ్డి, ముప్పాళ్ళ శ్యామ్ సుందర్ రాజు పరిశీలించారు మహాశివరాత్రి పర్వదినం నాడు భైరవకోనకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా కట్టుదిట్ట మైన ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా జలపాతం వద్ద అన్నదానాలు నిర్వహించే ప్రదేశాలు క్యూ లైన్ లు త్రాగునీటి సౌకర్యం వాహనాల పార్కింగ్, పరిసరాల పరిశుభ్రత వంటి విషయాలను భైరవకోన పరిధిలోని పనులను పరిశీలించారు భక్తులకి అన్ని ఏర్పాట్లు ఉండే విధంగా చూసుకోవాలని ఆలయ సిబ్బందికి సూచించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు కొండ కింద భాగం నుండి దర్శనానికి వెళ్లే భక్తులకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆలయ సిబ్బందికి ఏర్పాట్లు గురించి పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వంశీకృష్ణారెడ్డి, ముప్పాల శ్యాంసుందర్ రాజు, మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గుంటి మడుగు వెంకట రామరాజు, చెరుకుపల్లి వెంకటరెడ్డి, ఎమ్ ఆర్ శ్రీనివాసులు, విద్యుత్ సిబ్బంది, అధికారులు, అర్చక బృందం, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణస్వామి దేవస్థానం నకు వచ్చు భక్తులకు అన్న ప్రసాదావితరణ కార్యక్రమం.

# ముస్తాబవుతున్న కాకతీయ కమ్మవారి అన్నదాన సత్రం



**సి యస్ పురం, పెన్ పవర్, ఫిబ్రవరి 24**

సి ఎస్ పురం మండలం మిట్టపాలెం గ్రామంలో వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో 67వ సప్తా హ్నిక మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చు భక్తులకు శ్రీ నారాయణస్వామి కాకతీయ కమ్మవారి అన్నదాన సత్రంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భోజన సదుపాయం ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ నారాయణ స్వామి కాకతీయ కమ్మవారి అన్నదాన సత్రంలో గత 15 సంవత్సరాల నుండి బ్రహ్మోత్సవాలకు వచ్చు వేలాది మంది భక్తులకు మహాశివరాత్రి రోజు ఉదయం 11 గంటల నుండి రాత్రి ఒంటిగంట వరకు దాతల సహకారంతో పదివేల మందికి భోజన సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు ఈ సంవత్సరము కూడా మహాశివరాత్రి రోజు అనగా 26వ తేదీ వేలాది మంది వచ్చే భక్తులకు భోజన సదుపాయం కోసం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు ఈ అన్నదాన సత్రంలో మిగతా రోజుల్లో చుట్టుపక్కల గ్రామాల నుండి పేద కుటుంబాలు వారి పిల్లలకు పెళ్లిళ్ళ అలాగే పుట్టినరోజు వేడుకలు, పంక్షన్లకు ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు కావున భక్తులందరూ అన్నదాన సత్రం నకు విచ్చేసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు.



1997 లో స్వామి వారి చిత్ర పటము

## భైరవకోన, నారాయణస్వామి దేవస్థానం

### బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన సర్ఫ్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్.




**పెన్ పవర్, పామూరు, ఫిబ్రవరి 24.**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జరగనున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, ప్రశాంతంగా జరిగేందుకు తీసుకోవలసిన భద్రతాపరమైన చర్యలు మరియు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చేయాల్సిన ఏర్పాట్ల గురించి సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ బందోబస్తు విధుల్లో ఉన్న సివిల్, ట్రాఫిక్ మరియు ఇతర విభాగాల అధికారులు మరియు సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ భీమా నాయక్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండడంవల్ల భద్రతా పరమైన పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, విఐపీలతో పాటు సాధారణ భక్తులకు కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మహిళా భక్తులు, పిల్లలు, వృద్ధుల కోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బందోబస్తు విధుల్లో ఉన్న అధికారులు మరియు సిబ్బంది తమకు కేటాయించిన విధులను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని సిఐ భీమ నాయక్ సూచించారు.

## పామూరు ఎంపీడీవోగా ఎల్ బ్రహ్మయ్య



**పెన్ పవర్, పామూరు, ఫిబ్రవరి24**

పామూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సోమవారం ఎల్ బ్రహ్మయ్య బాధ్యతలను చేపట్టారు. ఎంపీడీవోగా పనిచేస్తున్న బి సురేష్ అనారోగ్యం బాగాలేక సెలవు పై ఉన్నారు. ప్రకాశం జిల్లా టంగుటూరు ఎంపీడీవోగా పనిచేస్తున్న బదిలీపై ఎల్ బ్రహ్మయ్య ను నియమించారు. సోమవారం ఉదయం పామురు ఎంపీడీవో గా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజా పరిషత్ కార్యాలయం సిబ్బంది స్వాగతిస్తూ ఆయనను పుష్పగుచ్చం ఇచ్చి శాల్వా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజకీయ షేక్ మస్తాన్ వలి , పరిపాలన అధికారి చెన్నకేశవరెడ్డి, నరసింహారావు , జూనియర్ సహాయకులు ఎం స్రవంతి, అభినందనలు తెలిపారు.

## కనుల పండువగా అశ్వవాహనంపై శ్రీ నారాయణస్వామి వారి గ్రామోత్సవం

**సి యస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 24**

సి యస్ పురం మండలం మిట్టపాలెం గ్రామంలో వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో శ్రీ నారాయణస్వామి వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, శ్రీ నారాయణ స్వామి కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో అశ్వవాహనంపై స్వామివారి గ్రామోత్సవ కార్యక్రమంను శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో 67వ సప్తాహ్నిక మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా వైభవంగా నిర్వహించారు శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి శ్రీ నారాయణ స్వామి వార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యుత్ దీప కాంతుల నడుమ కనుల పండుగగా శేష వాహనంపై కొలువు దీర్చారు అనంతరం కోవిలంపాడు, మిట్టపాలెం గ్రామాలలోని పురవీధులలో బాగా భజంత్రీలు నడుమ బ్యాండు వాయిద్యాలతో అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు పూజ కార్యక్రమమునకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని పురవీధుల్లో నీటితో స్వామివారికి వారు పోసి అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ,శ్రీ నారాయణస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహా బాబు,కొమ్మినేని వెంకట్రావు, ముడియాల నారాయణరెడ్డి, కె శేషారెడ్డి, బైసాని మధుసూదన్ కండక్టర్, ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## మహా భక్తి ఛానల్ ప్రారంభ పూజా కార్యక్రమం పాల్గొన్న ఇంటూరి






**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 24:**

గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా మహా టీవీ వారు నూతనంగా ప్రారంభిస్తున్న మహా భక్తి ఛానల్ ప్రారంభోత్సవ ఏర్పాట్లు పరిశీలించి ప్రారంభ పూజా కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, చీరాల శాసనసభ్యులు ఎం. ఎం కొండయ్య, విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ ప్రజలకు నిజాలను చూపిస్తూ, ప్రజల పక్షాన పోరాడే అనే కార్యక్రమాలను చేస్తూ నూతనంగా భక్తి ఛానల్ ప్రారంభించడం శుభ సంఘటనని తెలిపారు.మహా భక్తి ఛానల్ ప్రజలకు ఆధ్యాత్మిక ప్రశాంతతను ధార్మిక మార్గదర్శకత్వాన్ని అందించడంలో కృషి చేస్తుందని తెలిపారు. నూతనంగా భక్తి ఛానల్ ప్రారంభిస్తున్న మహా టీవీ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పరకొండపాడు దళితులకు స్మశాన స్థలం కేటాయించాలి

### సబ్ కలెక్టర్ కు మొరపెట్టుకున్న దళితులు

**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 24**

గుడ్లూరు మండలం పరకొండపాడు దళితులకు స్మశాన స్థలం కేటాయించాలని, సోమవారం నాడు గ్రీవెన్స్ లో కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ కోలా కొండయ్య, కే రాము, జి శివ, గారపాటి రామయ్య పాల్గొన్నారు. దళిత కాలనీలో 100 మంది నివాసం ఉంటున్నారని, కానీ నేటికీ స్మశానం స్థలము లేక, ఖాళీ ప్రదేశాలను ఉపయోగించుకుంటున్నామని, దీనివలన మేము అనేక రకాలుగా ఇబ్బందులకు గురి అవుతున్నామని, దళిత నాయకులు సబ్ కలెక్టర్ కి విన్నవించు కున్నారు. మేము అర్జీ ఇచ్చిన తర్వాత 3గురు మండల తాసిల్దారులు మారిపోయారని కానీ మా సమస్య మాత్రం పరిష్కారం కాలేదని పెంచుకున్నారు. మీరైనా మా సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని దళితులు అన్నారు. ప్రస్తుతం 160/5లో, 13 సెంట్లు స్థలాన్ని ఉపయోగించుకుంటున్నామని, దీనికి తోడు 160/4లో ఉన్న 42 సెంట్లు స్థలాన్ని కూడా, మాకు రికార్డు పరంగా ఇచ్చి మమ్మల్ని ఆదుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, దళితులకు స్మశాన స్థలం నేటికి లేకపోవడం, సరే అయితే కాద ని, వెంటనే స్మశాన స్థలం కేటాయించాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనచేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.



### వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే

# కేంద్రం కొత్త మార్కెటింగ్ చట్టం

- బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి మూడు శాతం నిధులు కేటాయించడం దుర్మార్గం
- మిర్చికి రూ. 20 వేలు మద్దతు ధర ఇవ్వాలి
- దేశమంతా కేరళ తరహా రుణ విమోచన చట్టాన్ని అమలు చేయాలి
- ఏప్రిల్ 15,16,17 తేదీలలో తమిళనాడులోని నాగపట్నం లో ఏఐకేఎస్ జాతీయ మహాసభలు
- ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య




**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం ఫిబ్రవరి 24:**

దేశంలోని వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నూతన వ్యవసాయ మార్కెటింగ్ చట్టాన్ని తీసుకువచ్చిందని అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య ధ్వజమెత్తారు. ప్రకాశం జిల్లా ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సోమవారం ఏపీ రైతు సంఘం ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రావుల వెంకయ్య మాట్లాడుతూ ప్రధాని మోడీ దేశ ప్రజలకు క్షమాపణ చెబుతూ మూడు నల్ల వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకుంటున్నట్లు రాతపూర్వకంగా ఇచ్చిన హామీని మరిచి , వ్యవసాయ రంగాన్ని, రైతన్న కుదెలు చేసే కొత్త వ్యవసాయ మార్కెటింగ్ చట్టాలను తీసుకురావడం దుర్మార్గమన్నారు. ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే రైతాంగం డిమాండ్ చేస్తున్న డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల మేరకు సి టు ఘ 50 ప్రకారం రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇవ్వటంతో పాటుగా, చట్టబద్ధత చేస్తామన్న హామీని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది అన్నారు. కొంతమేర రైతుల పండించిన పంటలకు మద్దతు ధర ఇవ్వటంలో కేరళ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిస్తే, ఆ తర్వాత స్థానంలో పంజాబ్ నిలిచింది అన్నారు. ఏపీలోని ముఖ్యమంత్రి చంద్రబాబుకు రైతాంగ సమస్యల ఊసే పట్టలేదు అన్నారు. కేంద్రంలోని బిజెపి రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశంలోని అన్ని రైతు సంఘాలతో కలిసి సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జనవరి 26వ తేదీన దేశంలోని 500 జిల్లా కేంద్రాలలో ట్రాక్టర్ ర్యాలీలో నిర్వహించామన్నారు. అయినప్పటికీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి కనీస స్పందన లేదన్నారు. అందుకే దేశంలోని అన్ని రాష్ట్రాలలో మార్చి 5వ తేదీ నుండి 10తేదీ వరకు నిరవధిక ధర్నాలు, నిరాహార దీక్షలు, నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చి , ఆయా రాష్ట్రాల అసెంబ్లీలలో పంటల మద్దతు ధరపై తీర్మానాలు చేసేలా ఒత్తిడి పెంచుతున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో దేశంలో 60 శాతం మంది ప్రజలు ఆధారపడి ఉన్న వ్యవసాయ రంగానికి కేవలం రూ. 171 వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ఇది మొత్తం బడ్జెట్లో పోలిస్తే కేవలం మూడు శాతం నిధులు మాత్రమే వ్యవసాయ రంగాన్ని కేటాయించడం దుర్మార్గమన్నారు. బడ్జెట్లో డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులు గాని, రుణ విమోచన గురించి కానీ, రుణమాఫీ గురించి గానీ, నూతన విద్యుత్ బిల్లు ఉపసంహరణ గురించి గానీ లేకపోవడం కేంద్ర ప్రభుత్వం రైతాంగం పట్ల ఉన్న ప్రేమను చూసిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతులకు అదనంగా కేరళ ప్రభుత్వం బోనస్ గా రూ. 740 ప్రభుత్వ ఖజానా నుండి ఇవ్వడం అభినందనీయమన్నారు. అదే దారిలో తమిళనాడు తో పాటుగా పక్కనే ఉన్న తెలంగాణ రాష్ట్రం కూడా రూ. 500 ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎందుకు బోనస్ ప్రకటించలేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం తో పోటీపడి ఆంధ్రప్రదేశ్లో కూడా బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కొత్త వ్యవసాయ మార్కెటింగ్ చట్టాలు రాష్ట్రాల హక్కులు కేంద్రం హరించేలా ఉన్నాయన్నారు. కేరళలో ఉన్న రుణ విమోచన చట్టాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాలలో అమలు జరిగాలా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. నూతన విద్యుత్ బిల్లును ఉపసంహరించుకోవాలన్నారు. మిర్చి పంట ఉత్పత్తి వ్యయాన్ని దృష్టిలో ఉంచుకొని క్వింటాకు మిర్చి మద్దతు ధర రూ. 20వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ధరల స్థిరీకరణ నిధిని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తొలినాళ్లలో రూ. మూడు వేల కోట్లు కేటాయించారని, ఆ తర్వాత రెండు వేల కోట్లు, ఆ తర్వాత 1000 కోట్లు కేటాయించారని అన్నారు. అయితే ప్రస్తుతం బడ్జెట్లో ధరల స్థిరీకరణ నిధిని కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. ధరల స్థిరీకరణ నిధిని లక్ష కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 15,16,17 తేదీలలో అఖిలభారతకిసాన్ సభ జాతీయ మహాసభలు తమిళనాడు రాష్ట్రంలోని నాగపట్నం లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభలను దేశంలో రైతాంగఓ కుంటున్న సమస్యల పై చర్చించి, కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే వీరారెడ్డి మాట్లాడుతూ రానున్న రాష్ట్ర బడ్జెట్లో రాష్ట్రంలోని వ్యవసాయ రంగానికి, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అధిక నిధులు కేటాయించి రైతాంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు రెండువేల కోట్ల రూపాయల కేటాయించి నిర్వాసితుల సమస్యతో పాటుగా ప్రాజెక్టు పురోగతికి తోడ్పడాలని అన్నారు. రాయలసీమ ప్రాజెక్టులకు 1000 కోట్లు కేటాయించాలని అన్నారు. మిర్చి రైతులను ఆదుకునేందుకు గిట్టుబాటు ధరలు ప్రకటించకపోతే మార్చి మూడవ తేదీన గుంటూరులోని మిర్చి యార్డు దగ్గర రాష్ట్రంలోని మిర్చి రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని చెప్పి వీరారెడ్డి తెలిపారు.ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రైతాంగ ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చి ఎన్నికలలో గెలిచారు అన్నారు. అయితే బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎరువులు పురుగు మందులు, విత్తనాలు, డీజిల్, పెట్రోల్ ధరలు గణనీయంగా పెరిగి పంట ఉత్పత్తి పెట్టుబడి రెట్టింపు అయ్యిందే తప్ప, రైతాంగానికి ఎక్కడ ఆదాయం రెట్టింపైన దాఖలాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు ఉప్పుటూరు ప్రకాశరావు,డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవధి సుబ్బారావు, రైతు సంఘం నాయకులు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో లక్ష తులసి పూజ





**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 24**

కందుకూరు పెద్ద బజారులో ఉన్న శ్రీ కోదండ రామాలయంలో సోమవారం ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీరామచంద్రాచార్యులు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో, ఎంతో వైభవంగా, కన్నుల పండుగ శ్రీ సీతా సమేత కోదండ రామునికి లక్ష తులసి పూజ నిర్వహించారు. మహిళా భక్తులు రామనామ మాలపిస్తూ తులసీ దళాలను స్వామివారికి అందజేశారు. మహిళా భక్తులు విష్ణు సహస్రనామ పారాయణం, భక్తి పాటలు ఆలపించారు. ఆలయ ప్రాంగణం రామనామ స్మరణతో మార్మోగింది. స్వామివారిని తులసి దళాలతో కన్నుల పండుగ అలంకరించారు. ఈ సందర్భంగా అర్చకులు రామచంద్రాచార్యులు మాట్లాడుతూ విష్ణుమూర్తికి ఎంతో ప్రీతిపాత్రమైన తులసీ దళాలతో స్వామివారికి పూజించటం వలన శ్రీ కోదండ రాముని ఆశీస్సులు కందుకూరు ఆర్యవైశ్యులకు, కందుకూరు నగర ప్రజలకు ఉంటాయని ఆయన అన్నారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ మురారిశెట్టి వెంకట సుబ్బారావు, ఆలయ ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి శ్రీనివాసులు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## 19 వ విడత పిఎం కిసాన్ నిధులు విడుదల

### పీఎం కిసాన్ నిధులు రావాలంటే తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**సి యస్ పురం, పెన్ పవర్, ఫిబ్రవరి 24**

మండల వ్యవసాయాధికారి బి సంపత్ కుమార్ చంద్రశేఖరపురం మండలంలోని చంద్రశేఖరపురం రైతు సేవ కేంద్రం 2 నందు పిఎం కిసాన్ లబ్ధిదారుల రైతుల తోటి మండల వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్ గారు ఫార్మర్ రిజిస్ట్రీ క్యాంప్ నిర్వహించారు , ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు పిఎం కిసాన్ 19వ విడత లో డైరెక్ట్ గా రైతు కుటుంబానికి రూ. 2,000 చొప్పున అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు, పిఎం కిసాన్ వస్తా ఆగిపోయినటువంటి రైతులు ఎవరైనా ఉన్నట్లయితే ఈకేవైసీ వేశారా లేదా అనేది ఒకసారి చూసుకోవలని, ఈ కేవైసీ తో పాటు ఆధార్ నెంబర్కు అకౌంట్ నెంబర్ లింక్ అయిందా లేదా అనేది ఒకసారి వెరిఫై చేసుకోవాలని తెలిపారు, పిఎం కిసాన్ పథకం రావాలంటే ఉండవలసినటువంటి విధివిధానాలను గురించి రైతులకు అవగాహన కల్పించారు, పీఎం కిసాన్ పడేటటువంటి రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు, రాబోయే రోజులలో పిఎం కిసాన్ డబ్బులు పడాలంటే తప్పనిసరిగా ఈ 11 అంకెల రైతు విశిష్ట ప్రత్యేక సంఖ్య ఉంటేనే అమౌంట్ వస్తాయని తెలిపారు, అనంతరం ప్రధానమంత్రి వర్యులు పీఎం కిసాన్ విడుదల చేసినటువంటి లైవ్ ప్రోగ్రాం ని మరియు వారి సందేశాన్ని వినడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు పి రామ శారద, ఉద్యానవన సహాయకురాలు షేక్ పర్వీన్ బేగం మరియు రైతులు పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# పారిశుధ్య కార్మికులను వడ్డీ వ్యాపారులు ఇబ్బంది పెడితే కఠిన చర్యలు

## బ్యాంకు పాస్‌పుస్తకాలు, ఏటీఎం కార్డులు కార్మికులకు ఇచ్చివేయాలి అధిక వడ్డీలు వసూలు చేస్తూ కార్మికులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు హెచ్చరిక


**పెన్ పవర్ చిలకలూరిపేట ఫిబ్రవరి 24:**

చిలకలూరిపేట:మున్సిపల్ పారిశుధ్య కార్మికల వద్ద కొంతమంది వడ్డీ వ్యాపారులు బ్యాంకు పాస్ పుస్తకాలు, ఏటీఎంలు కార్డులు తమ వద్ద ఉంచుకొని అధిక వడ్డీకి అప్పులు ఇస్తున్నట్లు తెలిసిందని, ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు హెచ్చరించారు. చిలకలూరిపేట మున్సిపాలిటీ పరిధిలో 300 మంది పారిశుధ్య కార్మికులు పనిచేస్తుంటే,ఇందులో 35 మంది మాత్రమే పర్మినెంట్ కార్మికులుగా ఉన్నారని వెల్లడించారు. అయితే ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికుల్లో కొంతమంది మద్యానికి, ఇతర వ్యసనాలకు బానిసలుగా మారారని చెప్పారు. వీరి బలహీనతను ఆసరాగా తీసుకొని కొంతమంది వడ్డీ వ్యాపారులు రూ. 10 ఆ బడి వడ్డీకి డబ్బులు ఇచ్చి, వారి ఏటీఎం కార్డులు, బ్యాంకు పాస్



పుస్తకాలు తమ ఆధీనంలో ఉంచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేవారు. ఈ విషయాన్ని తాము తీవ్రంగా పరిగణిస్తున్నట్లు, ఇటువంటి వారిపై చర్యలుతీసుకోవడం జరుగుతుందన్నారు. కార్మికులకు బ్యాంకుల వారితో మాట్లాడి అతి తక్కువ వడ్డీకే రుణాలు ఇప్పిస్తానని, అవసరమైన ఇటువంటి రుణాలు తీసుకొని బ్యాంకు పాస్‌పుస్తకాలు, ఏటీఎం కార్డులు తీసుకోవాలని సూచించారు. ఇటువంటి రుణాలతో వారి కుటుంబాలు సంతోషంగా ఉంటాయని, వారి భవిష్యత్తు అవసరాలకు ఇవి ఉపయోగపడతాయని చెప్పారు. వడ్డీ వ్యాపారులు పారిశుధ్య కార్మికులను ఇబ్బందులకు గురి చేయరాదని,వారి బ్యాంకు పాస్‌పుస్తకాలు, ఏటీఎంకార్డులు తిరిగి ఇచ్చేయాలని కోరారు. అలా కాని పక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.మున్సిపల్ పారిశుధ్య కార్మికులను వడ్డీ వ్యాపారులు ఇబ్బంది పెడితే సహించేది లేదన్నారు.

## పోలిచెర్ల వారి వివాహ వేడుకలలో పాల్గొన్న కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్




**సి యస్ పురం, పెన్ పవర్, ఫిబ్రవరి 24:**

సియస్ పురం మండలం అరివేముల గ్రామానికి చెందిన పోలిచెర్ల నాయబ్ రసూల్, గౌస్ బి ద్వితీయ కుమారుడు పోలిచెర్ల ఖాజా హోసీన్ వివాహ వేడుకల్లో కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, అరివేముల గ్రామ సర్పంచ్ సన్నపురెడ్డి ప్రకాష్ రెడ్డి, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ గయాజ్, పులి ఆదినారాయణ, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, సర్పంచ్ బొట్ల చిరంజీవి, ఎంపీటీసీ షేక్ అబ్దుల్, షైక్ మహమ్మద్ హుస్సేన్, మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీను, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆలపాటి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

**చిరుమామిళ్ల శ్రీను, కోదాడ ప్రభాకర్, గోళ్ల సురేష్ యాదవ్**



**కారంపూడి పెన్ పవర్ ఫిబ్రవరి 24**

ఈనెల 27వ తేదీన జరగనున్న ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల ప్రచారాన్ని సోమవారం మాచర్ల శాసనసభ్యులు జూలకంటి. బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు.. కారంపూడి మండలంలోని పెద్దకొదంగండ్ల లో నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ లు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, కోదాడ ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధి గోళ్ళ సురేష్ యాదవ్ ప్రభుత్వ పాఠశాలలు కార్యాలయాలలో పనిచేస్తున్న పట్టభద్రులను వారు కలసి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. మండల కేంద్రంలోని గ్రాడ్యుయేట్ ఓటర్లను కలసి ప్రభుత్వం రాబోయే రోజుల్లో చేపట్టబోయే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. నిరుద్యోగ సమస్యను అధిగమించేందుకు తీసుకుంటున్న చర్యల గురించి వారికి వివరించారు. ప్రతి ఒక్కరూ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అందుకు ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కోసం ప్రత్యేక పూజలు





**చీరాల, పెన్ పవర్, ఫిబ్రవరి 24**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆరోగ్యం మెరుగుపడాలని ఆకాంక్షిస్తూ చీరాల గర్ల్స్ హైస్కూల్ వద్దగల శ్రీ మహాలక్ష్మి అమ్మవారి మందిరంలో జనసేన పార్టీ జిల్లా వీర మహిళ కారంపూడి పద్మిని మరియు వీర మహిళలు, జనసైనికులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం మెరుగుపడాలని, ఆయన రాష్ట్రం మరియు ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకునే మంచి వ్యక్తి అని అన్నారు.ప్రజల యొక్క భవిష్యత్తు ధ్యేయంగా పనిచేసే ప్రజా నాయకుడు మా పవన్ కళ్యాణ్ సంపూర్ణమైన ఆరోగ్యంగా ఉండాలని శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని కోరుకుంటూ పూజలు చేశాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో కారంపూడి పద్మిని,ఎర్ర గోపు నాగలక్ష్మి,షేక్ బాషా,పైడియ,షేక్ సుభాని,వి సుబ్బారావు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

## చిలకలూరిపేట నియోజకవర్గ, పట్టణ అభివృద్ధికి కూటమి అభ్యర్థి గెలుపు అనివార్యం -మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని



**పెన్ పవర్ చిలకలూరిపేట ఫిబ్రవరి 24:**

చిలకలూరిపేట: ఈనెల 27వ తేదీ జరగనున్న గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ రఫాని కోరారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రఫానీ మాట్లాడుతూ చిలకలూరిపేట పట్టణ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు ,నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వితోదికంగా కృషి చేస్తున్నారని ఈకోవలో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ కూటమి అభ్యర్థి అయినా ఆలపాటి రాజా గెలిస్తే చిలకలూరిపేట సర్వత ముఖాభివృద్ధి చెందుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. చిలకలూరిపేట పట్టణ పరిధిలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు అమృత్ పథకానికి నిధులు సమకూర్చే విషయంలో కృషి చేస్తున్నారని వెల్లడించారు. అపరిష్కృతంగా ఉన్న ఆటోనగర్ సమస్య త్వరలోనే పరిష్కారం కావునన్నదని వెల్లడించారు. టిట్కో గృహ సముదాయంలో అర్హులైన పేదలందరికీఇళ్లనుకేటాయించనున్నారని వెల్లడించారు. చిలకలూరిపేట పట్టణంలో పారిశుధ్యం తాగునీటి సమస్య రోడ్లు తదితర మౌలిక సదుపాయాలను కల్పించడానికి ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు కృషి చేస్తున్నారని చెప్పారు. నిరుద్యోగ యువత కోసం కూటం ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తున్నదని వారికి ఉద్యోగ, ఉపాధి కల్పన అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించిందని వెల్లడించారు. విజ్ఞత గల ఓటర్లు ఆలోచించి తమ ప్రథమ ప్రాధాన్యత ఓటును అలపాటి రాజేంద్రప్రసాద్ వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కులమతాలకు అతీతంగా విరాజిల్లుతోన్న పవిత్ర పుణ్యక్షేత్రం...

## రహదారి మాత ఆలయం : మాజీమంత్రి ప్రత్తిపాటి

**పెన్ పవర్ చిలకలూరిపేట ఫిబ్రవరి 24:**

గ్రామీణ క్రైస్తవుల ఉత్తమమైన భక్తి ఉద్యమంతో ఏర్పడిన అత్యున్నక్షేత్రమే, ఎర్ర కొండ రహదారి మాత పుణ్యక్షేత్రమని, అనేక మందికి స్వస్థత ఆశీర్వాదాలు అందిస్తూ, అత్యున్నత ప్రార్థనా క్షేత్రంగా భాసిల్లుతోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. యడ్లపాడు మండల కేంద్రంలోని ఎర్రకొండ రహదారి మాత వార్షికోత్సవం సందర్భంగా జరిగిన ప్రార్థనా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, బిషప్ చిన్నాబత్తిన భాగ్యరావు ఆశీర్వచనాలు తీసుకున్నారు. దాదాపు 70 ఏళ్ల క్రితం ఏర్పడిన పరమ పవిత్ర పుణ్యక్షేత్రమైన రహదారిమాత క్రైస్తవాలయం,



కులమతాలకు అతీతంగా విరాజిల్లుతోందన్నారు. లోకరక్షకుని మాత అయిన మరియతల్లి ఆశీర్వాదాలు ప్రజలందరికీ లభించాలన్నారు. మూడురోజులుగా రహదారి మాత పుణ్యక్షేత్రంలో జరిగిన వార్షికోత్సవ కార్యక్రమాలు క్రైస్తవ భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయని పుల్లారావు తెలిపారు. ఈ సందర్భంగా రహదారిమాత క్షేత్ర నిర్వాహకుల్ని, బిషప్ లకు మాజీమంత్రి ప్రత్యేక అభినందనలు తెలియచేశారు. కార్యక్రమానికి విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలిపిన క్షేత్రనిర్వాహకులు, శాసనసభ్యులు పుల్లారావుగారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమానంతరం అక్కడ ఏర్పాటుచేసిన అన్నదానాన్ని మాజీమంత్రి ప్రారంభించి, క్రైస్తవ విశ్వాసులకు అన్నవితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కామినేని సాయిబాబు, రాఘవయ్య, ముత్తవరపు సురేష్, సీతారామయ్య తదితులున్నారు.

## అన్నవరపు ఆనంద కిషోర్‌కు ఎమ్మెల్సీ ఓటు వేసి గెలిపిద్దాం



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 24:**

బాపట్ల : గుంటూరు కృష్ణా పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నవరపు ఆనందకిషోర్‌కు ఓటు వేసి గెలిపించాలని బాపట్ల నియోజకవర్గంలో యువనేత గొవతోటి విజయ్ ఆద్వర్యంలో గత కొన్నిరోజులుగా విస్తృత ప్రచారం జరుగుతుంది. ఈ సందర్భంగా స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి అన్నవరపు ఆనంద్‌కిషోర్ బాపట్లలో పలు ప్రాంతాల్లో పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించారు. సమాజంలో అణగారిన ప్రజల తరుపున వివక్షకు గురవుతున్న ప్రజల గొంతుకగా దశాబ్ధాలుగా ఉద్యమాలు చేస్తున్న అన్నవరపు కిషోర్‌కు మద్దతుగా నిలవాలని గోవతోటి విజయ్ సూచించారు. ఉన్నత విద్యావంతుడిగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విద్యార్థి నాయకుడిగా యవతలో చైతన్యం తెచ్చిన అన్నవరపు కిషోర్‌ను చట్టసభలకు పంపించుకుని మన హక్కుల కోసం పోరాటం చేసుకోవాల్సిన ఆవశ్యతక ఉందన్నారు. ఈ నెల 27వ తేదీన జరగనున్న పట్టభద్రుల ఎన్నికలలో తొలి ప్రాధన్యత ఓటును నాలుగు సంఖ్యను గుర్తించి అన్నవరపు కిషోర్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అన్నవరపు కిషోర్ గెలుపు సామాన్యుడి గెలుపుగా చాటిచెప్పేందుకు మనమంతా సిద్దంగా ఉండాలన్నారు.

## కనుల పండువగా అశ్వవాహనంపై శ్రీ నారాయణస్వామి వారి గ్రామోత్సవం

**సి యస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 24**

సి యస్ పురం మండలం మిట్టపాలెం గ్రామంలో వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో శ్రీ నారాయణస్వామి వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, శ్రీ నారాయణ స్వామి కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో అశ్వవాహనంపై స్వామివారి గ్రామోత్సవ కార్యక్రమంను శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో 67వ సప్తాహ్నిక మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా వైభవంగా నిర్వహించారు శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి శ్రీ నారాయణ స్వామి వార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యుత్ దీప కాంతుల నడుమ కనుల పండుగగా శేష వాహనంపై కొలువు దీర్చారు అనంతరం కోవిలంపాడు, మిట్టపాలెం గ్రామాలలోని పురవీధులలో బాగా భజంత్రీలు నడుమ బ్యాండు వాయిద్యాలతో అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు పూజ కార్యక్రమమునకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని పురవీధుల్లో నీటితో స్వామివారికి వారు పోసి అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ,శ్రీ నారాయణస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహా బాబు,కొమ్మినేని వెంకట్రావు, ముడియాల నారాయణరెడ్డి, కె శేషారెడ్డి, బైసాని మధుసూదన్ కండక్టర్, ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కారంపూడి మండలంలో జోరుగా టీడీపీ నేతలు ఎన్నికల ప్రచారం

**కారంపూడి పెన్ పవర్ ఫిబ్రవరి 24**

కారంపూడి మండలంలోని పేట సన్నిగండ్ల, కారంపూడి, కాచవరం, ఇనపరాజు పల్లి, గాదెవారిపల్లి, చిన్న కొదమగుండ్ల, పెద్ద కొదమండ్ల , కాకాని వారి పాలెం , గ్రామంలో సోమవారం పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల ప్రచారాన్ని టీడీపీ నేతలు నిర్వహించారు. పలు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో, మోడల్ స్కూల్, రైతు భరోసా సచివాలయాలలో, ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల ఓటర్లను స్వయంగా కలసి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన 8 నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. రానున్న రోజుల్లో చేపట్టబోయే అభివృద్ధి పనులను గురించి వారికి తెలిపి, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కు తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి మద్దతు పలకాలని ఓటర్లను కోరారు.



ఈ కార్యక్రమంలో చప్పిడి రాము, గోళ్ల. సురేష్ యాదవ్, పంగులూరి. లక్ష్మయ్య, చిరుమామిళ్ల శ్రీను, కోదాడ ప్రభాకర్, అడిగోప్పల. మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# మహాశివరాత్రి వేడుకలకు ఘనంగా ధనమల్లయ్య ముస్తాబు



**కారంపూడి పెన్ పవర్ ఫిబ్రవరి 24**

కారంపూడి మండలం, ఒప్పిచర్ల గ్రామ శివారులోని నల్లమల్ల అడవి ప్రాంతంలో ఈ నెల 26 జరగబోయే మహాశివరాత్రి వేడుకలు పురస్కరించుకొని.. ధనమల్లయ్య ఘనంగా ముస్తాబయ్యారు. కారంపూడి మండలంలో చారిత్రాత్మకమైన దేవాలయం అంటే ధన మల్లయ్య అని మండల ప్రజలు చెప్పుకుంటారు. నల్లమల అడవిలో ధనమల్లయ్య స్వయంభూగా వెలిసి అభిషేకాలను స్వీకరిస్తున్నారు. ఒప్పిచర్ల గ్రామ ప్రజల సహకారంతో ధనమల్లయ్య దేవాలయం మరింతగా అభివృద్ధి చెందింది. ధనమల్లయ్య స్వామి వారి దేవాలయానికి పురాతనప్రాముఖ్యత ఉంది.. దేవాలయం ముందు ఉన్న కోనేరులో... కొండల్లో ఉన్న కోనేరులన్నీ ఎండిపోయిన కూడా... దేవాలయంలో కోనేరు మాత్రం.. ఎప్పుడు నిండుకుండలా ఉంటుంది. నల్లమల్లకొండల్లో జీవిస్తున్న జంతువులన్నీ ఎండాకాలంలో ఆ కోనేరులోకి వచ్చి.. ద్రాహం తీర్చుకొని వెళ్లిపోతాయని గ్రామ ప్రజలు చెప్పుకుంటారు. ఒప్పిచర్ల గ్రామం నుండి ఐదు కిలోమీటర్ల దూరం దేవాలయం ఉండటంతో... గ్రామ ప్రజల సహకారంతో దేవాలయం కు వచ్చే భక్తులకు రవాణా సౌకర్యం ఫ్రీగా గ్రామ ప్రజలు కల్పించారు. అలాగే మహాశివరాత్రి రోజున జరిగే భారీ అన్నదానికి కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తారు. దేవాలయం కొచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు.. నూతనంగా రహదారిని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ధన మల్లయ్య స్వామి దేవాలయంకి కార్తీక, మాఘ మాసల్లో భక్తులు ఎక్కువగా వచ్చి అభిషేకాలు, పొంగళ్ళు వండి తమ మొక్కుబళ్ళు తీర్చుకుంటారు. అలాగే మహాశివరాత్రి వేడుకలు పురస్కరించుకొని శివరాత్రి రోజున ఘనంగా శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తారు.



# శ్రీశైల మల్లన్న తలపాగా గ్రామోత్సవం

**వేటపాలెం, పెన్ పవర్, ఫిబ్రవరి 24**

ఈనెల 26వ తారీకున మహాశివరాత్రి పండుగ సందర్భంగా వేటపాలెం మండల పరిధిలోని రామన్నపేట లోని కొత్త నగర్ కు చెందిన సాదు శ్రీనివాసరావు శివ స్వామి తలపాగా వస్త్రము తయారు చేయడం జరిగినది. 41 రోజులు శివ స్వామి మాల ధరించి నియమా నిష్టలతో 360 మీటర్లు తలపాగా వస్త్రము తయారు చేయడం జరిగింది. దానిలో భాగముగా సోమవారం గ్రామ సేనాధిపతులు బాపట్ల జిల్లా దేవాంగ్ సంక్షేమ సంఘం మరియు గ్రామ ప్రజలు సహకారంతో తలపాగా గ్రామ కార్యక్రమం జరిగింది. ముందుగా వారి ఇంటి వద్ద నుండి ఊరేగింపుగా శ్రీ రామలింగేశ్వర దేవస్థానమునకు తీసుకొని వచ్చి ప్రత్యేక పూజలు అనంతరం గ్రామ ఉత్సవం జరిగింది. గ్రామ శివాలయంలో తలపాగా ఉంచి మంగళవారం ఉదయం శ్రీశైలం కు తీసుకొని వెళ్ళటం జరుగుతుంది. తదుపరి ఆలయ సంప్రదాయాల ప్రకారం దేవాంగపురికి చెందిన పృథ్వీ వెంకటేశ్వర్లు వారి కుటుంబ సభ్యులు శ్రీశైల మల్లన్న ఆలయ శిఖరమునకు అలంకరణ చేయడం జరుగుతుంది. ఉత్సవ్ కార్యక్రమం పూర్తయిన తర్వాత దాతలు సహాయ సహకారాలుతో సుమారు 1000 మందికి అన్నసంతర్పణ కార్యక్రమం కమిటీ వారు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊటుకూరి సుబ్రహ్మణ్యస్వామి, చేనేత విభాగం అధ్యక్షులు పిచ్చుక శ్యామ్, బల్ల వెంకటేశ్వరరావు, లింగమూర్తి, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షులు బండ్ల తిరుమలా దేవి,రాష్ట్ర అధికార ప్రతినిధి యారాసు అరుణ్ బాబు, బాపట్ల జిల్లా అధ్యక్షులు కుర్మా రాహుల్, బండ్ల బాబు, పృథ్వి ఆదిశేషు, పిచ్చుక భార్గవ్ చల్లా విజయ్, భూసం శ్రీనివాసరావు, ఆలయ కమిటీ అధ్యక్షులు పింజల శ్రీనివాసరావు, బండ్ల సురేంద్రబాబు, మోహనరావు దంతం శ్రీను, గ్రామ సేనాధిపతులు, దేవన వెంకటేశ్వర్లు బులసల రామలింగేశ్వరరావు, మహిళా ప్రతినిధులు ఎర్ర శివ నాగమల్లేశ్వరి, పింజల ప్రసన్న లక్ష్మి, పనుజుల శిరీష, పింజల పోలయ్య, పృద్వి రమేష్. చింతం వీరయ్య, గుత్తి ధనుంజయ గుత్తి దేవకి మొదలగు వారు పాల్గొన్నారు.







# మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ముఖ్యమంత్రి కి లేఖలు





**చీరాల, పెన్ పవర్, ఫిబ్రవరి 24**

పొరుగు సేవలు కార్మికుల కోసం గత వైసిపి ప్రభుత్వం కాలంలో ఏర్పాటు చేసిన ఆప్కాస్ ను రద్దు చేయాలని ఇటీవల జరిగిన మంత్రివర్గం సమావేశం తీర్మానించిన నేపథ్యంలో ఆప్కాస్ లో ఉన్న పొరుగు సేవల కార్మికులందరిలోనూ తీవ్ర భయాందోళన నెలకొన్నరీత్యా ఆప్కాస్ ను రద్దు చేస్తే తిరిగి దళారీ వ్యవస్థ రంగంలోకి వస్తుంది ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయే ప్రమాదం ఏర్పడిరది. పొరుగు సేవల కార్మికుల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించి ఉద్యోగ భద్రత, భరోసా కల్పించే విధంగా కార్మికులు అందరినీ రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ సోమవారం చీరాల మునిసిపల్ కార్మికులు ఏపి మునిసిపల్ వర్కర్స్%ఇ% ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటీయు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి గారికి సామూహిక లేఖలు రాసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆప్కాస్ ను రద్దుచేసి ఒప్పంద కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తుందని కార్మికులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నాము అని, అయితే ఆవిధంగా కాకుండా పాట దళారీ వ్యవస్థ ను తీసుకొచ్చే ఆలోచనలు చేయడం సరికాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్ ను రద్దు చేస్తే మున్సిపాలిటి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులం దరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సీఐటీయూ చీరాల కమిటీ నాయకులుబాపట్ల జిల్లా కన్వీనర్ చిమట వీరాస్వామి చీరాల కమిటీ నాయకులు జీ. ఇమ్మానియెల్, డి.శామ్యూల్, క్రాంతిసాగర్, సింగయ్య, షేక్ చాంద్ బాషా,గొల్లప్రోలు నాగేశ్వరరావు,పి. సురేష్, బి.రాబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య

## రాష్ట్రా అభివృద్ధి టిడిపితోనే సాధ్యం : ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య

**- 100 కుటుంబాలు టిడిపి లోకి చేరిక - పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే**





**చీరాల, పెన్ పవర్, ఫిబ్రవరి 24**


ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించే లక్ష్యంగా సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పెద్ద ఎత్తున పార్టీలో చేరికల కార్యక్రమం జరిగింది. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వేటపాలెం ఎక్స్ సర్పంచ్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో 100 కుటుంబాలు టిడిపిలోకి రావటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య 100 కుటుంబాల వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజాసేవకు అన్ని వేళలా కట్టుబడి ఉంది అన్నారు.ప్రజల మద్దతుతో పార్టీలో మరింత నూతన ఉత్సాహం రావటంతో మరింతగా బాధ్యత పెరిగింది అన్నారు. కావున అందరు సమిష్టిగా పార్టీ కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే విధంగా కలిసి పని చేసి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నేతలు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.







# వైసీపీ లో నెంబర్ 2 ఎవరు...



**విజయనగరం, ఫిబ్రవరి24, పెన్ పవర్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో నెంబర్ 2 ఎవరు? విజయసాయిరెడ్డి స్థానాన్ని భర్తీ చేసేది ఎవరు? పొలిటికల్ సర్కిల్లో ఇదే ఆసక్తికర చర్చ. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత చాలామంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. ఇప్పటికీ అదే పరంపర కొనసాగుతోంది. రాజ్యసభ సభ్యులతో పాటు ఎమ్మెల్సీలు సైతం పదవులకు రాజీనామా చేశారు. పార్టీలో నెంబర్ 2 అంటూ గుర్తింపు పొందిన విజయసాయిరెడ్డి సైతం రాజీనామా చేశారు. ఏ రాజకీయ పార్టీలో చేరలేదు. వ్యవసాయం చేసుకుంటానని చెప్పుకొచ్చారు. అయితే విజయసాయిరెడ్డి తర్వాత ఆ స్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పావులు కదిపిన నేత ఎవరు అంటే మాత్రం సమాధానం దొరకడం లేదు.వాస్తవానికి నెంబర్ 2 అంటూ విజయ సాయి రెడ్డితర్వాత చాలామంది ఉండేవారు. ముఖ్యంగా సజ్జల రామకృష్ణారెడ్డి ప్రముఖంగా వ్యవహరించేవారు. పార్టీతో పాటు ప్రభుత్వంలో చాలా యాక్టివ్ గా పని చేసేవారు. జగన్మోహన్ రెడ్డి సైతం ఎంతో ప్రాధాన్యం ఇచ్చేవారు. ఒకానొక దశలో విజయసాయిరెడ్డిని సైడ్ చేసి నెంబర్ 2 స్థానాన్ని ఆక్రమించుకున్నారు సజ్జల రామకృష్ణారెడ్డి. అయితే ఎన్నికల ఫలితాల అనంతరం సజ్జల యాక్టివ్ తగ్గించారు. జగన్మోహన్ రెడ్డి ప్రాధాన్యమిస్తున్న మునుపటిలా యాక్టివ్ గా లేరు. దీంతో నెంబర్ 2 స్థానం అనేది ఖాళీగా ఉండిపోయింది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వంటి సీనియర్ ఉన్న ఆయన కుమారుడు మిథున్ రెడ్డి ఢిల్లీ వ్యవహారాలు చూస్తున్నారు. కేవలం తెర వెనుక వ్యూహాలను మాత్రమే పెద్దిరెడ్డి రచించగలరు.అయితే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నెంబర్ 2 అంటే గుర్తుకొస్తున్నారు బొత్స సత్యనారాయణ. ఆయన మాజీ మంత్రి, ఆపై ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేశారు. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో లీడ్ రోల్ పోషిస్తున్నారు. ఉభయగోదావరి జిల్లాల పార్టీ కోఆర్డినేటర్ గా ఉన్నారు. ఆపై విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అయ్యారు. క్యాబినెట్ హోదాతో సమానమైన శాసనమండలిలో విపక్ష నేతగా కొనసాగుతున్నారు. తరచూ మీడియా ముందుకు వస్తున్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నారు. బొత్స సత్యనారాయణ తో సమకాలీకులైన నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. కానీ వారు ఎవరు ముందుకు రావడం లేదు.

ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై దాడులతో పాటు కేసులు పెరుగుతున్నాయి. మరోవైపు జగన్మోహన్ రెడ్డి భద్రతపై కూటమి ప్రభుత్వం వివక్ష చూపుతోంది. దీనిపై తాజాగా గవర్నర్కు ఫిర్యాదు చేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బృందం. దానికి సారథ్యం వహించారు బొత్స సత్యనారాయణ. మీడియా ముందుకు వచ్చి కూడా మాట్లాడారు. విశాఖలో ప్రత్యేక ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. దీంతో పార్టీలో ఇప్పుడు నెంబర్ 2 పాత్రలో బొత్స సత్యనారాయణ ఉన్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. జగన్మోహన్ రెడ్డి సైతం బొత్సకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# రుషికొండ భవనాలను ఏం చేయాలి



**విశాఖపట్టణం, ఫిబ్రవరి 24, పెన్ పవర్:** ఎన్నికలకు ముందు..ఆ తర్వాత..ఆ సౌధం చుట్టే చర్చ. భవిష్యత్ అవసరాల కోసం కట్టామని వైసీపీ..కాదు జగన్ కోసమే ప్యాలెస్ నిర్మించారని టీడీపీ..మాటకు మాటతో రచ్చ నడుస్తూనే ఉంది. విశాఖ సాగర తీరాన ఉన్న రుషికొండ భవనాలు ఇప్పుడు మరోసారి హాట్ టాపిక్ అవుతున్నాయి.ఢిల్లీలో శీష్ మహల్ను మ్యూజియం చేస్తామని బీజేపీ సర్కార్ చెప్పడంతో..ఏపీలో రుషికొండ నిర్మాణాలను ఏం చేస్తారనే దానిపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. రుషికొండ భవనాలను ఏపీ సర్కార్ ఏం చేయబోతోంది.? ప్రభుత్వమే వాడుకుంటుందా.? రిసార్టుల కోసం రెంట్కు ఇస్తారా.? కూటమి ప్రభుత్వం ఎందుకు ఓ నిర్ణయానికి రాలేకపోతోందా.?అందమైన సాగర తీరం. దానిని ఆనుకుని ఉన్న కొండ. ఆ గుట్టను తవ్వి కట్టిన భవనాలు. ఆ నిర్మాణాల చుట్టూ వివాదం. ఏపీ ఎన్నికల ముందు నుంచి ఇప్పటివరకు ఆ రచ్చ నడుస్తూనే ఉంది. వైసీపీ హయాంలో కట్టిన రుషికొండ భవనాలు..ప్రతీసారి ఏదో ఒక సందర్భంలో హాట్ టాపిక్ అవుతున్నాయి. ఆ భవనాలను దేని కోసం వాడుతారోనన్న ఆసక్తి అంతకంతకు పెరుగుతోంది. మొన్నటివరకు వివాదాస్పదంగా ఉన్న..ఆ ప్యాలెస్ కథ ఇప్పుడు ఇంకా ఇంట్రెస్టింగ్గా మారుతోంది. ఢిల్లీలో శీష్ మహల్ వార్తల్లో నిలుస్తున్న వేళ.. విశాఖలో ఉన్న రుషికొండ భవనాలపై కూడా ఆసక్తికర చర్చ జరుగుతోంది.ప్రకృతిని ధ్వంసం చేసి, పర్యావరణాన్ని డ్యామేజ్ చేసి..వైసీపీ సర్కార్ ఆ భవనాలను కట్టిందని టీడీపీ ముందు నుంచి విమర్శిస్తూ వస్తోంది. అలా ఎన్నికలకు ముందు నుంచి ఇప్పటివరకు రుషికొండ భవంతుల చుట్టూ ఇప్పటికీ వివాదం కొనసాగుతోంది. రాష్ట్రపతి, ప్రధానితో పాటు ప్రముఖులు వచ్చినప్పుడు అతిథి గృహాలుగా వాడేందుకు కట్టామని కొందరు వైసీపీ నేతలు చెప్పుకుంటూ వచ్చారు. మరికొందరు జగన్ కోసమే నిర్మించాం, అయితే తప్పేంటన్నట్లుగా మాట్లాడారు.ఇలా కేరాఫ్ కాంట్రవర్సీగా ఉన్న రుషికొండ భవనాలు..వైసీపీని తీవ్రంగా డ్యామేజ్ చేశాయన్న చర్చ ఉంది. ఉత్తరాంధ్రలో పార్టీ ఓటమికి ఆ భవనాలు ఓ కారణమని ఆ పార్టీ నేతలే చెప్తున్న పరిస్థితి. ఎవరు కట్టుమన్నారు..చెప్తే వినలేదని కూడా పలువురు నేతలు ఓపెన్ స్టేట్మెంట్లు ఇస్తున్నారు.అలా రచ్చకు దారి తీసిన రుషికొండ భవనాలపై ఇప్పెడెలా ముందుకెళ్లాలనే దానిపై కూటమి సర్కార్ కొన్నాళ్లుగా తర్జనభర్జన పడుతోంది. ప్రభుత్వ అవసరాలకే వాడుకుందామా లేక ప్రైవేటుకు ఇద్దామా అనేదానిపై ఇంటర్నల్గా చర్చలు జరుపుతూనే ఉందట. అయితే ఈ భవనాలను వాడితే ఓ బాధ..వాడకపోతే మరో బాధ అన్నట్లుగా ఉందట పరిస్థితిఇప్పటికే ఖాళీగా ఉన్న ఈ భవనాల నిర్వహణకు ప్రతి నెలా లక్షల్లో ఖర్చవుతోంది. నిర్వహణ సామర్థ్యం, నైపుణ్యం ఉన్న సిబ్బంది లేరు. వీటిని రిసార్టులుగా మార్చాలన్నా అక్కడి నిర్మాణాలు అందుకు తగ్గట్లు లేవు. దీంతో వచ్చే ఆదాయం కన్నా నిర్వహణ భారం ఎక్కువవుతుందని భావిస్తున్నారు. అందుకే రుషికొండ భవనాలను ఏం చేయాలనే దానిపై ఆలోచనలో పడ్డట్లు తెలుస్తోంది.రుషికొండపై 9.88 ఎకరాల్లో 7 భవనాలు నిర్మించారు. అత్యాధునిక సౌకర్యాలతో కట్టిన ఈ భవనాల నిర్వహణకే ప్రతీ రోజు లక్ష వరకు ఖర్చు అవుతుందని ఇంజినీరింగ్ నిపుణుల అంచనా వేస్తున్నారు. ఈ భవనాలను పూర్తి స్థాయిలో వాడటం మొదలుపెడితే 100 మంది వరకు సిబ్బంది అవసరమట. మరో 50 మంది షిఫ్టుల్లో పని చేయాల్సి ఉంటుందని..ఇప్పటికే కొన్ని వస్తువులు పాడైనట్లు చెబుతున్నారు.ఇక రుషికొండ భవనాలకు కరెంట్ బిల్లుల బకాయిలు పేరుకుపోతున్నాయట. ప్రతి నెలా సగటున 6 లక్షలపైనే బిల్లు వచ్చిందట. ఇప్పటివరకు కోటి రూపాయలకు పైగా విద్యుత్ బిల్లు బకాయి ఉన్నట్లు చెబుతున్నారు. ఖాళీగా ఉన్న భవనాలకే ప్రతి నెలా 40 వేల నుంచి 60 వేల యూనిట్ల విద్యుత్తు ఖర్చవుతుందని అంటున్నారు. అదే పూర్తి స్థాయిలో వాడటం మొదలుపెడితే కరెంట్ యూసేజ్ రెండింతలు అవుతుందని అంచనా.భవనాల దగ్గర 10వేల 4 చదరపు మీటర్లలో 58 రకాల మొక్కలు నాటారు. వీటిలో చాలావరకు విదేశాల నుంచి తెచ్చినవే. వాటి నిర్వహణ సరిగ్గా లేక చాలా మొక్కలు ఎండిపోయాయి. అయితే విలువైన ప్రభుత్వ ఆస్తిని నిరుపయోగంగా ఉంచడం సరికాదని పలువురు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఢిల్లీలో సీఎం కేజ్రీవాల్ హయాంలో నిర్మించిన శీష్మహల్ చర్చకు వచ్చింది. అక్కడి బీజేపీ ప్రభుత్వం శీష్మహల్ను మ్యూజియంగా మారుస్తామంటోంది. ఏపీలో పవర్లో ఉన్న ఎన్డీయే సర్కార్ కూడా అలాంటి నిర్ణయమే తీసుకుంటుందా అన్న చర్చ మొదలైంది.రుషికొండను ప్రభుత్వ అవసరాల కోసం వాడుకుంటారా లేక ప్రైవేటుకు ఇస్తారా అన్నది ఇంకా తేలడం లేదు. శీష్మహల్ విషయంలో అక్కడి బీజేపీ ప్రభుత్వం వెంటనే నిర్ణయం ప్రకటించడంతో..ఏపీలో కూటమి సర్కార్ కూడా రుషికొండ భవనాలపై ఏదో ఒకటి తేల్చాలని భావిస్తోందట. కూటమి ప్రభుత్వం రుషికొండ భవనాలపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి మరి.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# ఏపీకి టెస్లా కంపెనీ

**విజయవాడ, ఫిబ్రవరి 24, పెన్ పవర్:** ప్రపంచ ప్రఖ్యాత గాంచిన టెస్లా కంపెనీ ఆంధ్రప్రదేశ్ కు వచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో టెస్లా కంపెనీ ఎలాన్ మస్క్ తో సమావేశమయినప్పుడు భారత్ కు వచ్చేందుకు అంగీకారం కుదిరింది. అయితే న్యూ ఢిల్లీ, ముంబయిలో టెస్లా కంపెనీ కార్యాలయాలను ప్రారంభించడమే కాకుండా అందుకు అవసరమైన సిబ్బందిని కూడా నియమించేందుకు టెస్లా కంపెనీ సిద్ధమయింది. ఢిల్లీతో పాటు ముంబయిలో తొలుత షోరూంలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అయితే టెస్లా కంపెనీ వాహనాల తయారీ పరిశ్రమ ఎక్కడ ఏర్పాటు చేస్తుంది చెప్పలేదు. అందుకోసం మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి అయితే ఎలాన్ మస్క్ మదిలో ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయడంపై సానుకూలతగా ఉన్నారని చెబుతున్నారు. ఏపీ ప్రభుత్వం ఇస్తున్న రాయితీలతో పాటు ఇప్పటికే అనంతపురంలో కియా పరిశ్రమ కార్ల ఉత్పత్తిని తయారు చేస్తూ గణనీయమైన ప్రగతిని సాధించింది. అనంతపురం జిల్లాలో ఉన్న ఈ పరిశ్రమ కు దగ్గరలోనే బెంగళూరు ఉండటంతో కార్ల రవాణా కూడా సులువుగా మారనుంది. అనేకచోట్లకు కార్గో విమానాల ద్వారా పంపేందుకు సులువుగా మారింది. దీంతో పాటు చిత్తూరు జిల్లాలోని శ్రీసిటీని కూడా పరిశీలనలో ఉందంటున్నారు. ఇది తమిళనాడుకు దగ్గరగా ఉండటం, అంతర్జాతీయ ఎయిర్ పోర్టు, సముద్రం ద్వారా కార్లను పంపే సౌకర్యం ఉండటంతో దీనిని కూడా పరిశీలస్తున్నారని తెలిసింది. అయితే దీనిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే చంద్రబాబు ఈ విషయంలో రెండడుగులు ముందుకు వేసి టెస్లా కంపెనీని ఏపీకి తెచ్చేందుకు అన్ని రకాల ప్రయత్నిస్తున్నారు. పొలిటికల్ లాబీయింగ్ తో పాటు తనకున్నఅనుభవాన్నిజోడించి టెస్లా కంపెనీని ఏపీకి తీసుకు వచ్చి ప్రత్యర్థుల నోళ్లను మూయించాలని భావిస్తున్నారు. గత ఏడాది అమెరికాలో పర్యటించిన మంత్రి నారా లోకేశ్ కూడా టెస్లా సీఎఫ్ఓవైభవ్ తనేజాకు ఏపీలో సానుకూలపరిస్థితులు వివరించారు. ప్రెజెంటేషన్ కూడా ఇచ్చారు. టెస్లా అధినేత ఎలాన్ మస్క్ తో సంబంధాలున్న వారందరితో పెద్దయెత్తున లాబీయింగ్ చేయించేందుకు సిద్ధపడుతున్నారు. స్లా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ ప్లాంట్ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గట్టిగా కృషిచేస్తున్నట్లు ఎకనమిక్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధి బోర్డు ఆంధ్రప్రదేశ్ను టెస్లాకు అనువైన గమ్యస్థానంగా మార్చుతున్నట్లు తెలిపింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న పోర్టుల అనుసంధానం, భూమి లభ్యత.. టెస్లా ప్లాంట్ ఏర్పాటుకు ఉపయోగపడతాయని ఏపీ ప్రభుత్వం తెలియజేసినట్లు సమాచారం. మరోవైపు 2024 అక్టోబర్లోనే టెస్లా కంపెనీతో ఏపీ ప్రభుత్వం చర్చలు ప్రారంభించింది. అప్పట్లో అమెరికాలో పర్యటించిన మంత్రి నారా లోకేష్ టెస్లా సీఎఫ్వో వైభవ్ తనేజాతో భేటీ అయ్యారు. ఈ విషయంపై చర్చించారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎలాన్ మస్క్ భేటీతో ప్లాంట్ ఏర్పాటు అంశం మరోసారి తెరపైకి వచ్చింది.మరోవైపు టెస్లా కంపెనీని ఆకర్షించేందుకు ఏపీ ప్రభుత్వం పలు ప్రోత్సాహకాలు ఆఫర్ చేసినట్లు తెలిసింది. అవసరమైన భూమిని సైతం అందించేందుకు సిద్ధమైనట్లు సమాచారం. అయితే టెస్లా కంపెనీ తొలుత కార్ల దిగుమతిపైనే ఫోకస్ పెట్టినట్లు సమాచారం. ఆ తర్వాతే పూర్తి స్థాయి తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. మరి ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ ఏ మేరకు వర్కవుట్ అవుతుంది.. టెస్లా కంపెనీ ఏపీకి వస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు ఏపీలో ఇప్పటికే కియా కార్ల పరిశ్రమ ఏర్పాటైన సంగతి తెలిసిందే. అనంతపురం జిల్లాలో కియా కార్ల ప్లాంట్ ఏర్పాటు చేసింది. ఈ ప్లాంట్ నుంచి ఇప్పటికే కార్ల ఉత్పత్తి, అమ్మకాలు కూడా జరుగుతున్నాయి.నిజంగా ఏపీ టెస్లాకు వస్తే మాత్రం చంద్రబాబు అధికారం చేపట్టిన తొలి ఏడాది పెట్టుబడుల రంగంలో అద్భుతమైన ప్రగతిని సాధించినట్లే. ఈ విషయం నేషనల్ మీడియాలో కూడా రావడంతో ఇతర రాష్ట్రాల సీఎంలు అప్రమత్తమయ్యారు

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# అసెంబ్లీకి దూరమేనా..

**విజయవాడ, ఫిబ్రవరి 24, పెన్ పవర్:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాలకు వచ్చే అవకాశం కనిపించడం లేదు. ఎందుకంటే ఆయన తనకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తానని ఖచ్చితంగా చెబుతున్నారు. ఆయనతో పాటు పది మంది ఎమ్మెల్యేలు కూడా సభకు హాజరు అయ్యే ఛాన్స్ లేదు. గెలిచిన పదకొండు మంది ఎమ్మెల్యేల్లో కొత్తగా గెలిచిన వారు కూడా ఉన్నారు. వారికి



కూడా తాము సభకు వెళ్లి తమ నియోజకవర్గ సమస్యలపై ప్రశ్నించాలని ఉంటుంది. జగన్ హుకుం కారణంగా వారు అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉంటున్నారు. పార్టీ అధినేతగా ఆయన సభకు దూరంగా ఉండవచ్చు. అంతే తప్ప మొత్తం వైసీపీ ఎమ్మెల్యేలను ఆపే హక్కు ఎక్కడిది అని కొందరు నేతలు ప్రశ్నిస్తున్నారు.అయితే నెంబరు వల్లనే తాము ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని అధికార పార్టీ నేతలు స్పష్టంగా చెబుతున్నప్పటికీ దానిని పట్టుకుని వేలాడితే ప్రయోజనం ఏముంటుందని ప్రశ్నిస్తున్నారు. సభకు వెళ్లాలి. అవమానాలు భరించాలి. నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు దాదాపు మూడున్నరేళ్ల పాటు సభకు రాలేదా? అని ప్రశ్నిస్తున్నారు. అవమానాలు భరించాలని, అప్పుడే మరింత సానుభూతి పెరుగుతుందని చెబుతున్నప్పటికీ జగన్ తన చెవులకు ఎక్కించుకోవడం లేదని వైసీపీ నేతలే చెబుతున్నారు. అసెంబ్లీని బాయ్ కాట్ చేస్తున్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ శాసనమండలి విషయంలో మాత్రం అలాంటి షరతులు ఉంచలేదు. అక్కడ తమ పార్టీ బలం ఎక్కువగా ఉండటంతో ఎమ్మెల్సీలు సభకు హాజరవుతున్నారు.అవమానకరమైన మాటలు వినాల్సి వస్తుంద సెటైర్లు చెవిన పడతాయి. జగన్ కు మాట్లాడే అవకాశం స్పీకర్ ఇవ్వాల్సి ఉంటుంది. ఆ ఇచ్చిన సమయంలో ప్రజా సమస్యలను ప్రస్తావించవచ్చు. అదే సమయంలో అధికార పార్టీపై కూడా విమర్శలు చేయవచ్చు. అంతే తప్ప తనకు అధికారం ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని మొండికేస్తే ఎవరికి నష్టం అని నిలదీస్తున్నారు. ప్రజల్లోకి వెళ్లినా సభలో వేసే ప్రశ్నలు రికార్డవుతాయి. అవి పదికాలం పాటు గుర్తుండిపోతాయి. సభకు వెళ్లినంత మాత్రాన జగన్ గౌరవానికి భంగం కలిగించేందుకు ఎవరూ ప్రయత్నించరు. ఒకవేళ ప్రయత్నించినా వారిని ప్రజలు చీత్కరించుకుంటారు. గత శాసనసభలో అలా వ్యవహరించిన వారిని ప్రజలు ఓడించిన విషయాన్ని గుర్తు చేసుకోవాలి.. టీడీపీ కూటమి ఎన్నికల సందర్భంగా అనేక హామీలు ఇచ్చింది. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు వంటి కీలక అంశాలున్నాయి. వీటిపై అధికార పక్షాన్ని నిలదీసేందుకు వచ్చిన అవకాశాన్ని చేజేతులా జగన్ చేజార్చుకుంటున్నారని సొంత పార్టీ నేతలే చెబుతున్నారు. బయట ఎంత మొత్తుకున్నా, మీడియా సమావేశాలు పెట్టి విమర్శలు చేసినా ఫలితం లేదు. ప్రజా సమస్యలకు రెస్పాన్స్ రావాలంటే సభకు వెళ్లాలని పలువురు వైసీపీ సీనియర్ నేతలు కూడా చెబుతున్నప్పటికీ జగన్ మాత్రం పట్టించుకోవడం లేదు. బెంగళూరులో కూర్చుని శాసనసభ సమావేశాలు ప్రత్యక్ష ప్రసారాలను చూస్తారేమో. మరి జగన్ ఇకనైనా ఆలోచనను మార్చుకుని సభకు రావాలని వైసీపీ క్యాడర్ కూడా కోరుతుంది.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# ఆరోగ్య శ్రీ స్థానంలో ఆరోగ్య భీమా

**విజయవాడ, ఫిబ్రవరి 24, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్య శ్రీ పథకానికి ప్రభుత్వం స్వస్తి చెప్పేందుకు సిద్ధమయింది. ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఆరోగ్యశ్రీ ప్రభుత్వ ఖజానాకు భారంగా మారడంతో ఈనిర్ణయం తీసుకుంటున్నట్లు గతంలోనే చంద్రబాబు అధికారులతో జరిగిన సమావేశంలో ప్రస్తావించారు. అందరికీ ఉచిత బీమా సౌకర్యం కల్పిస్తే ఖజానాపై భారం తగ్గుందని, తద్వారా బీమా కంపెనీలు ఇచ్చే సొమ్ముతో ప్రజారోగ్యాన్ని పరిరక్షించవచ్చని చంద్రబాబు భావించారు. ఈ మేరకు ఆయన ఆరోగ్య బీమా అమలు చేసేందుకు సిద్ధమయ్యారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచి ప్రారంభమైన ఆరోగ్య శ్రీ పథకం బాగా పాపులర్ అయింది. అయితే దానివల్ల కార్పొరేట్ ఆసుపత్రులకు ఏటా వందల కోట్ల రూపాయలు చెల్లించాల్సి రావడంతో ఇబ్బందిగా మారింది. ప్రస్తుతం కొత్తగా ఏర్పాటయిన కూటమి ప్రభుత్వానికి ఆరోగ్య శ్రీ తెల్లఏనుగులా తయారైంది. ప్రజల్లో బాగా పాపులర్ అయిన ఈ పథకాన్ని తొలగించాలా? వద్దా? అన్న దానిపై చాలా వరకూ సమాలోచనలు జరిపి ఏ రకంగానైనా ప్రజారోగ్యాన్నికాపాడుకోవాడానికి మరొక కొత్త పథకంతో ముందుకు వస్తే తప్ప ఈ భారం నుంచి బయటపడలేమని చంద్రబాబు భావించారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు కూడా అధికారులు సిద్ధం చేశారు. అంతా ఓకే అయితే ఏప్రిల్ నెల నుంచి ఆరోగ్య శ్రీ స్థానంలో ఆరోగ్య బీమా పథకం అమలులోకి వచ్చే అవకాశముంది. అయితే బీమా కంపెనీలు క్లెయిమ్ ల విషయంలో ఆలస్యం చేయకుండా కూడా ముందుగానే ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటుంది.కేవలం ఆరు గంటల్లోనే క్లెయిమ్ అయ్యేలా బీమా కంపెనీలకు చంద్రబాబు క్లియర్ కట్ గా ఆదేశించారు. అయితే ఏపీని రెండు యూనిట్లుగా విభజించాలని నిర్ణయించారు. శ్రీకాకుళం జిల్లా నుంచి కృష్ణా జిల్లా వరకూ ఒక యూనిట్ గా, గుంటూరు నుంచి మిగిలిన జిల్లాలను మరొక యూనిట్ గా గుర్తించనున్నారు. ఈ రెండు యూనిట్లకు వేర్వేరుగా టెండర్లు పిలిచి బీమా కంపెనీలను ఆహ్వానిస్తారు. ఎన్టీఆర్ ట్రస్ట్ కింద ఏడాదికి 25 లక్షల వరకూ ఉచిత చికిత్సలను అందిస్తున్నట్లుగానే ఈ ఉచిత బీమాతో కూడా ఏడాదికి ఇరవై ఐదు లక్షల వరకూ ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించారు. ఆదాయంతో సంబంధం లేకుండా అందరికీ ఉచిత బీమా వర్తింప చేసేలా చర్యలు తీసుకునే అవకాశముంది. ఏడాదికి రెండున్నర లక్షల మేరకేఉచితంంగా వైద్య సేవలు అందుతాయి. ఆపైన అవసరమైతే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అందించాలని నిర్ణయించారు. మరి బీమా కంపెనీలు ఈ కొత్త విధానంలో ప్రజలను ఏ మేరకు సంతృప్తి పరుస్తాయి? ఇబ్బంది పెడతాయన్నది చూడాల్సి ఉంది. దీనికి సంబంధించి చంద్రబాబు అధికారికంగా నిర్ణయం తీసుకుంటే ఏప్రిల్ నుంచి కొత్త ఉచిత బీమా పథకం ఏపీలో అమలు కానుంది.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# ఆలయాలకు ర్యాంకులు..

**విజయవాడ, ఫిబ్రవరి 24, పెన్ పవర్: :** కాణిపాకం వరసిద్ధి వినాయకుడి ఆలయం భక్తుల నుంచి మంచి మార్కులు కొట్టేసింది. ఆలయాల గురించి భక్తుల్లో ఉన్న అభిప్రాయాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా తీసుకుంటోందివసతులు, దర్శనం త్వరగా జరగడం, ప్రసాదం రుచి వంటి అంశాలపై భక్తుల నుంచి ఏపీ ప్రభుత్వం ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా అభిప్రాయాలు సేకరించింది. ఈ మేరకు పలు ఆలయాలకు ర్యాంకులు ఇచ్చింది. ఇందులో కాణిపాకం ఆలయం అగ్రస్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానంలో శ్రీకాళహస్తి, తృతీయ స్థానంలో ద్వారకా తిరుమల, ఆ తర్వాతి స్థానంలో విజయవాడ కనకదుర్గమ్మ, సింహాచలం, శ్రీశైలం, అన్నవరం ఆలయాలు ఉన్నాయి..ఈ గత నెల 20 నుంచి ప్రతి వారం సగటున 30,000 మంది భక్తుల నుంచి అభిప్రాయాలు తీసుకుని పలు వివరాలు తెలిపింది. భక్తుల నుంచి వసతులు, దర్శనం త్వరగా జరగడం, ప్రసాదం రుచి గురించి అభిప్రాయాలు తీసుకున్నామని చెప్పింది. ఆయా అంశాల్లో ప్రతి ప్రశ్నకు సంబంధించి ఆయా ఆలయాలకు వేర్వేరు ర్యాంకులు వచ్చాయి.మూడింటికి కలిపి చూస్తే కాణిపాకం ఆలయం అగ్రస్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానంలో శ్రీకాళహస్తి, తృతీయ స్థానంలో ద్వారకా తిరుమల, ఆ తర్వాతి స్థానాల్లో విజయవాడ కనకదుర్గమ్మ, సింహాచలం, శ్రీశైలం, అన్నవరం ఆలయాలు ఉన్నాయి.ఆ మూడు అంశాల్లో భక్తుల నుంచి కాణిపాకం వరసిద్ధి వినాయకుని ఆలయం గురించి మంచి అభిప్రాయాలు రావడంతో ఆ ఆలయం అగ్రస్థానంలో నిలిచింది. ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకోవడంలో భాగంగా దేవాలయాల్లో అందిన మౌలిక వసతులు, వాష్రూమ్స్, రవాణా వంటి అంశాలపై ప్రశ్నలు అడిగారు.ఏడు ఆలయాల్లో కలిపి దర్శనాల సమయంపై 78 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా ఆలయాల్లో ప్రసాదాల నాణ్యతతో పాటు రుచిపై 84 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని ఆలయాల్లో భక్తులు నుంచి సంతృప్తి స్థాయి 95 శాతం ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు
ఆంధ్రప్రదేశ్ సర్కారు ఆదేశించింది.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# బజ్జీ భలే పసిగట్టాడే

## కోహ్లీ సెంచరీని ముందే ఊహించిన టీమిండియా మాజీ స్పిన్నర్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ తన జోస్యంతో మాట నిలబెట్టుకున్నాడు. ఆదివారం(ఫిబ్రవరి) పాకిస్థాన్ తో మ్యాచ్ కు ముందు విరాట్ కోహ్లీ సెంచరీ కొడతాడని బల్లగుద్ది చెప్పడం విశేషం. కావాలంటే తన మాటలు రాసిపెట్టుకోవాలని శపథం చేశారు. అంతేకాదు, విరాట్ సెంచరీ మరుక్షణం తన భాంగ్రా స్టెప్పులు చూస్తారని పలికారు. పేలవ ఫామ్ లో ఉన్న కోహ్లీ సెంచరీని ఎవరూ ఊహించలేదు. కోహ్లీపై ఉన్న అభిమానంతో హర్భజన్ అలా చెప్పి ఉండొచ్చని ఈ విషయాన్ని ఎవరూ పట్టించుకోలేదు. కానీ హర్భజన్ చెప్పిందే జరిగింది. రోహిత్ శర్మ ఔటైన తర్వాత క్రీజ్ లోకి వచ్చిన కోహ్లీ.. మొదట్లో పరుగులు చేయడానికి ఇబ్బంది పడ్డాడు. ఆచితూచి ఆడుతూ సింగిల్స్ పైనే ఎక్కువగా దృష్టి పెట్టాడు. మరో ఎండ్ లో గిల్ వేగంగా ఆడడంతో కోహ్లీపై ఒత్తిడి తగ్గింది. 62 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్న కోహ్లీ .. అదే జోరును కొనసాగిస్తూ ఇన్నింగ్స్ చివరి వరకు నిలబడ్డాడు. భారత విజయానికి మరో రెండు పరుగులు కావాల్సిన దశలో కోహ్లీ ఫోర్ కొట్టి సెంచరీని పూర్తి చేసుకున్నాడు. 2023లో న్యూజిలాండ్ పై వన్డే వరల్డ్ కప్ లో సెంచరీ కొట్టిన విరాట్.. మరో 14 నెలల తర్వాత వన్డేల్లో సెంచరీని నమోదు చేశాడు. కోహ్లీ ఇన్నింగ్స్ లో 7 ఫోర్లున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్థాన్‌తో ఆదివారం (ఫిబ్రవరి ) జరిగిన మ్యాచ్ లో టీమిండియా 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. పెద్దగా కష్టపడకుండానే రోహిత్ సేన అలవోక విజయాన్ని అందుకుంది. టాస్ నెగ్గిన పాకిస్తాన్ 49.4 ఓవర్లలో 241 రన్స్‌కు ఆలౌటైంది. సౌద్ షకీల్ (76 బాల్స్‌లో 5 ఫోర్లతో 62), మహ్మద్ రిజ్వాన్ (77 బాల్స్‌లో 3 ఫోర్లతో 46), ఖుష్దిల్ షా (39 బాల్స్‌లో 2 సిక్సర్లతో 38) రాణించారు. అనంతరం కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ (67 బాల్స్‌లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 56) మెరుపులతో ఇండియా 42.3 ఓవర్లలోనే 244/4 స్కోరు చేసి గెలిచింది.

**హర్భజన్ ఏం చెప్పాడంటే..?**

"నేనిప్పుడు ఒక పెద్ద అంచనా వేయబోతున్నాను. పాకిస్తాన్ పై విరాట్ కోహ్లీ 100 పరుగులు చేస్తే ఎలా ఉంటుంది..? అవును నేనంటోంది నిజమే. గత 4 నెలల్లో అతను ఎలా రాణించాడనేది ప్రజలకు, అభిమానులకు అనవసరం. ఆ స్కోర్లు ఎవరికీ గుర్తుండవు. రేపు పాకిస్థాన్‌పై 100 పరుగులు చేస్తే ప్రజలు ఖచ్చితంగా గుర్తుంచుకుంటారు. దేశం మొత్తం అతని వెనుకే ఉంది. విరాట్ 100 పరుగులు చేస్తాడని నేను గట్టిగా నమ్ముతున్నాను. అది జరిగిన మరు నిమిషం నేను భాంగ్రా చేయబోతున్నాను.." అని హర్భజన్ అన్నారు. జట్టులో తన పాత్రేంటో కోహ్లీకి బాగా తెలుసని, అతను తిరిగి ఫామ్‌లోకి రావాలని హర్భజన్ అన్నారు. భారత స్టార్ ఫామ్‌లోకి రావడానికి ఇదే సరైన సమయమని తెలిపారు. కోహ్లీ శనివారం ప్రాక్టీస్ సెషన్‌కు 90 నిమిషాల ముందుగానే వచ్చి చెమటోడ్చిన విషయాన్ని హర్భజన్ ప్రత్యేకంగా ప్రస్తావించారు.

# విరాట్ కోహ్లీపై ప్రశంసల వర్షం కురిపించిన పాక్ కెప్టెన్

**ఛాంపియన్స్ ట్రోఫీలో పాక్ పై భారత్ విజయం**

**దుబాయ్ లో ఏకపక్షంగా సాగిన మ్యాచ్**

**సెంచరీతో రాణించిన కోహ్లీ**





**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా గ్రేట్ విరాట్ కోహ్లీ, పాక్ బ్యాటింగ్ స్టార్ బాబర్ అజామ్ లలో ఎవరు గొప్ప అనే చర్చ ఎప్పటినుంచో జరుగుతోంది. నిన్నటి మ్యాచ్ లో బాబర్ అజామ్ 23 పరుగులు చేసిన నిరాశపర్చితే... విరాట్ కోహ్లీ సెంచరీ సాధించి టీమిండియాకు అపురూప విజయాన్ని అందించాడు. ఈ నేపథ్యంలో, పాక్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ కూడా కోహ్లీ ఆటతీరుపై ప్రశంసల వర్షం కురిపించాడు. ఈ మ్యాచ్ కోసం కోహ్లీ ఎంత కఠోరంగా శ్రమించి ఉంటాడో నిన్నటి ఇన్నింగ్స్ చూశాక అర్థమైందని అన్నాడు. పరుగులు ఇవ్వకుండా కోహ్లీని కట్టడి చేయాలని భావించామని, కానీ తమ ప్రణాళికలను కోహ్లీ చిత్తు చేశాడని, ఎంతో ఈజీగా పరుగులు చేసి తమకు మ్యాచ్ ను దూరం చేశాడని రిజ్వాన్ వివరించాడు.

కోహ్లీ ఫిట్ నెస్ మెయింటైన్ చేసే విధానాన్ని ఎవరైనా మెచ్చుకుని తీరాల్సిందేనని అభిప్రాయపడ్డాడు. అతడూ క్రికెటరే... మేం కూడా క్రికెటర్లమే... కానీ ఫిట్ నెస్ పరంగా కోహ్లీ ఎంతో శ్రమిస్తాడని రిజ్వాన్ వ్యాఖ్యానించాడు. కోహ్లీని అవుట్ చేయడానికి నిన్న తాము చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయని, ఫామ్ లో లేడని అందరూ చెబుతున్నారు... కానీ నిన్న భారీ ఇన్నింగ్స్ ఆడి తమ నుంచి మ్యాచ్ లాగేసుకున్నాడని రిజ్వాన్ కొనియాడాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీలో విదేశీయులను కిడ్నాప్ చేసే కుట్ర.. పాక్ ఇంటెలిజెన్స్ హెచ్చరికలు




**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్తాన్ వేదికగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 జరుగుతుంది. 29 ఏళ్ళ తర్వాత పాకిస్థాన్ లో ఒక ఐసీసీ టోర్నీని నిర్వహించడం ఇదే తొలిసారి. అయితే పాకిస్థాన్ ఐసీసీ ఈవెంట్ లను నిర్వహించడం పట్ల ప్రస్తుతం ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్ లు చూడటానికి హాజరవుతున్న విదేశీ అతిథులను కిడ్నాప్ చేయడానికి "యాక్టివ్ కోవర్ట్ గ్రూపులు" కుట్ర పన్నుతున్నాయని పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ బ్యూరో అనుమానం వ్యక్తం చేసింది. దీంతో భద్రతా దళాలను హెచ్చరిస్తూ హై అలర్ట్ జారీ చేసింది.

తెహ్రిక్–ఇ తాలిబన్ పాకిస్తాన్, %ఖూఖూ%, బలూచిస్తాన్ ఆధారిత ఇతర గ్రూపులు సహా అనేక ఉగ్రవాద సంస్థలపై హెచ్చరిక జారీ చేయబడిందని సమాచారం. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని పాకిస్తాన్ భద్రతా దళాలు.. ఆటగాళ్లు, వారితో పాటు ఉన్న సిబ్బందికి హై సెక్యూరిటీ అందిస్తున్నాయట. 2024లో షాంగ్లాలో చైనా ఇంజనీర్లపై దాడి, 2009లో లాహోర్‌లో శ్రీలంక క్రికెట్ జట్టుపై కాల్పులు వంటి సంఘటనలు ఆందోళన రేకెత్తిస్తున్నాయి.

భద్రతా కారణాలను చూపుతూ భారతక్రికెట్ జట్టు పాకిస్తాన్‌కు వెళ్లడానికి నిరాకరించింది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా తమ మ్యాచ్ లన్నీ దుబాయ్ వేదికగా ఆడుతుంది. ఫిబ్రవరి 19 న ప్రారంభమైన ఈ మెగా ఈవెంట్ మార్చి 9 వరకు జరుగుతుంది. ప్రస్తుతం గ్రూప్ మ్యాచ్ లు జరుగుతున్నాయి. సోమవారం (ఫిబ్రవరి 24) గ్రూప్ ఏ లో పాకిస్థాన్, బంగ్లాదేశ్ మధ్య మ్యాచ్ జరుగుతుంది. ఆతిథ్య పాకిస్థాన్ జట్టు ఆడిన రెండు మ్యాచ్ ల్లో ఓడిపోయి టోర్నీ నుంచి దాదాపుగా నిష్క్రమించింది. మరోవైపు భారత్ రెండు విజయాలతో సెమీస్ కు దగ్గరైంది.

## బాలయ్య హీరోయిన్ సొగసైన ప్రదర్శన



# హాఫ్ షోల్డర్ గౌనులో రాశీ కిరాక్



ఇటీవల తెలుగు ఫిలింసర్కిల్స్ లో రాశీఖన్నా సందడి కొంత తక్కువగానే ఉంది. ప్రస్తుతం ఈ భామ ముంబై పరిశ్రమలో సినిమాలు, వెబ్ సిరీస్ లలో అవకాశాలు అందుకుంటోంది. తెలుగులో సిద్ధు జొన్నలగడ్డతో కలిసి %–%తెలుసు కదా%–% చిత్రంలో నటించనుంది. అభిమానులు ఈ చిత్రం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు రాశీ తన అభిమానులను నిరంతరం సోషల్ మీడియాల ద్వారా పలకరిస్తూనే ఉన్నారు. రాశీ వరుస ఫోటోషూట్లను షేర్ చేస్తూ ఫ్యాన్స్ ని ఇన్‌స్టాలో యంగేజ్ చేస్తున్నారు. తాజాగా ఈ దిల్లీ బ్యూటీ షేర్ చేసిన ఓ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది.రాశీ అందమైన ఆఫ్ షోల్డర్ డిజైనర్ ఫ్రాక్ ని ధరించింది. ఇది థై స్లిట్ ఎలివేషన్‌కి సహకరించే ఫ్రాక్. రాశీ ఈ బ్లాక్ డ్రెస్ లో ఎంతో స్టన్నింగ్ గా కనిపిస్తోంది. సింపుల్ గా మేకప్ లెస్ లుక్ లో కనిపించిన రాశీ చిరునవ్వుతో ఫోటోషూట్ కి ఫోజులిచ్చింది. రాశీ బ్లాక్ గౌన్ తన అందాన్ని పదింతలు పెంచిందని చెప్పాలి. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ యువతరంలో వైరల్ గా మారుతోంది.ఇటీవలే స్టార్ బోయ్ సిద్ధు జొన్నలగడ్డతో తెలుసు కదా? పోస్టర్లు విడుదలయ్యాయి. సిద్ధూతో రాశీ కెమిస్ట్రీ ఓ రేంజులో వర్కవుటైందని ప్రశంసలు కురుస్తున్నాయి. పోస్టర్ లో లవ్ ఇంటిమేట్ లుక్స్ యూత్ ని టీజ్ చేసాయి. రాశీ కొంత గ్యాప్ తర్వాత మరో యువహీరోతో ఘనంగా తన కంబ్యాక్ ని చాటుకునే పనిలో ఉంది. వ్యాట్ విల్ హ్యాపెన్స్ వెయిట్ అండ్ సీ.

## సోనాల్ తన దీపావళి గ్లోను చూపిస్తుంది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com